


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 148 | బుధవారం 4 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 148 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 4 WEDNESDAY february 2026 PAGES : 8 Rs :2-00

# కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు

అమరావతి:కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో కలిసి పయ్యావుల మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు పక్కనపెట్టి మరీ తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. తిరుమల లడ్డూలో వాడే నెయ్యిలో కల్తీ జరుగుతోందని తెలిసినా గత వైకాపా పాలకులు మౌనంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో వైకాపా హయాంలో వచ్చిన సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే తొక్కిపెట్టారని మండిపడ్డారు. నిబంధనలు సడలించి మరీ అక్రమాలకు గేట్లు తెరిచారని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా తప్పు చేసినందున రిపోర్టులో ఉన్నవారందరికీ నేరంలో భాగం ఉందని అభిప్రాయపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్టు చెప్పారు. తిరుమలలో ఇన్ని తప్పులు జరుగుతుంటే గత ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనంగా ఉన్నారని పయ్యావుల ప్రశ్నించారు. ఈ తప్పుల్లో వారు భాగస్వాములుగా ఉన్నారని ఆధారాలు చెబుతున్నాయన్నారు. సీఎఫ్‌టీఆర్ఐ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నివేదిక సూచనల మేరకు చర్యలు తీసుకోని వారిని ఏమనాలని అన్నారు. కల్తీ నిర్ధారణ పరీక్ష వద్దనగానే సడలింపు ఇవ్వటం నేరాన్ని ప్రోత్సహించటమే అన్నారు. ఏ నేపథ్యంలో సీఎం చంద్రబాబు మాట్లాడారో గ్రహించాలి. లడ్డూల్లో కొబ్బరి, పందికొవ్వు, పామాయిల్, ఫిష్ ఆయిల్ ఉన్నట్టు ఎన్‌డీడీబీ నివేదిక ఇచ్చింది. ల్యాబ్ నివేదికలోని సమాచారం ప్రకారమే సీఎం మాట్లాడారు. తెలిసిన వాస్తవాలను సీఎం ప్రజల ముందు పెట్టాలా? వద్దా? తితిదే ప్రక్షాళనలో భాగంగా ఈవోగా శ్యామలరావును నియమించారు. నమూనాలను సీఎఫ్‌టీఆర్ఐకి అప్పటి ఈవో



పంపించారు. 2022లో నివేదిక ఇస్తే దాన్ని సరిచేయకుండా ముందుకెళ్లారు. పాలసేకరణలో 3 నిబంధనలు పెట్టారు. 4లక్షల లీటర్ల పాలు సేకరించే సంస్థగా ఉండాలని నిబంధన ఉంది. సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న భోలే బాబా డెయిరీకి వెళ్లారు. నకిలీ పత్రాలతో టెండర్లలో పాల్గొన్నారని తెలిసినా మౌనం వహించారు. చుక్కపాలు లేకుండా నెయ్యి చేయడంపై ప్రజల్లో చర్చ జరగాలి. నేరంలో భాగస్వాములపై చర్యలు తీసుకునేందుకే విచారణ కమిషన్. బ్రిటీష్ పాలకులు, నిజాం కూడా తిరుమల వ్యవస్థలోకి చొరబడలేదని పయ్యావుల అన్నారు. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో పారదర్శకత కోసమే ప్రభుత్వ ప్రయత్నం తప్ప.. రాజకీయ కోణం ఇందులో లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తిరుమల శ్రీవారి పవిత్రత కాపాడే ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీని వైకాపా సమర్థిస్తోందా అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నించారు. 250కోట్ల అవినీతి కోసం భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. హిందూధర్మం మూలాలను దెబ్బతీసే విధంగా వైకాపా చర్యలు ఉన్నాయని దుయ్యబట్టారు.



# రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

**నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది**
**తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీకి చెల్లుచీటీ**
**ఎక్స్ వేదిగా కెటీఆర్ విమర్శలు**

హైదరాబాద్,: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు.మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శిం చారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు.

# ఇళ్లలోకి ఎస్సారెస్పీ కెనాల్ నీరు

**పట్టించుకోని అధికారులు**



శంకరపట్నం ఫిబ్రవరి 3: శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామంలో ఎస్సారెస్పి కెనాల్ నీరు నివాస ప్రాంతాల్లోకి చేరి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. ముఖ్యంగా కాకతీయ కెనాల్ నుండి వచ్చే నీరు సరైన కాల్వలు లేకపోవడంతో ఇండ్లలోకి ప్రవేశించి రోజుల తరబడి నిల్వ నీరు పారుతుంది.దీంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇళ్ల ఆవరణలు, రహదారులు నీటితో నిండిపోవడం వల్ల సాధారణ జీవనం అస్తవ్యస్తమవుతోంది. ముఖ్యంగా నీరు ఎక్కువ రోజుల పాటు నిల్వ ఉండటంతో ఇళ్ల పునాదులు బలహీనమై, కొన్ని చోట్ల ఇళ్లు కుంగిపోతున్నాయనే భయం నెలకొంది. చిన్న పిల్లలు, వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.కాకతీయ కెనాల్ నుండి వచ్చే నీటిని సరైన మార్గంలో మళ్లించకుండా వదిలేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. నీరు బయటికి వెళ్లే సరైన డ్రైనేజీ లేదా కాల్వలు లేకపోవడంతో ప్రతిసారీ నీరు ఇండ్లలోకి చేరి నిల్వ ఉంటోందని తెలిపారు.ఈ సమస్యపై వెంటనే స్పందించాలని గ్రామస్తులు గ్రామపంచాయతీ, నీటిపారుదల శాఖ అధికారులను కోరుతున్నారు. కెనాల్ ద్వారా వచ్చే నీటిని కాల్వల ద్వారా బయటికి పంపించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కెనాల్ నీటిని సరైన దిశలో మళ్లించి, గ్రామ ప్రజలకు ఉపశమనం కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

# మేడారం జాతర విజయవంతం

**ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాల్లో పనిచేస్తాం**
**ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా జాతర పూర్తి**
**మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి సీతక్క**



హైదరాబాద్,: ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంత మైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలను కూడా రేవంత్ ప్రభుత్వం విజయవంతం చేస్తుందని అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మేడారం మహాజాతర అత్యంత వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగియడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గత జాతరల కంటే మెరుగైన ఏర్పాట్లు చేశామని, అమ్మవార్ల ఆశీస్సులతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఆమె కొనియాడారు. ఈ ఏడాది జాతర అంచనాలకు మించి జరిగిందని మంత్రి తెలిపారు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా హైక్లాస్ పీపుల్ కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నాం' అని ఆమె పేర్కొన్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో 'తిరుగు జాతర' నిర్వహణతో ఈ వేడుకలు పూర్తిస్థాయిలో ముగుస్తాయని వెల్లడించారు. జాతర ఏర్పాట్లపై కొంతమంది కావాలనే విష ప్రచారం చేశారని సీతక్క మండిపడ్డారు. ముఖ్యంగా ఒక చిన్న దొంగతనం ఘటనను భూతద్దంలో చూపిస్తూ, జాతర ఏర్పాట్లు విఫలమయ్యాయనే రీతిలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, వాస్తవ పరిస్థితులను గమనించిన ప్రతిపక్ష నాయకులు సైతం ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించడం సంతోషకరమని ఆమె అన్నారు. జాతరలో మంత్రి సీతక్క చేసిన నృత్యంపై వచ్చిన వ్యాఖ్యలకు ఆమె దీటుగా సమాధానమిచ్చారు. మా ఆదివాసీ సంస్కృతిలో నృత్యం అనేది ఒక భాగం. విదేశాల నుంచి వచ్చేవారు కూడా మా నృత్యాలను ఇష్టపడి చేస్తున్నారు. అలాంటప్పుడు మా సొంత గడ్డపై, మా సంస్కృతిలో భాగంగా నేను నృత్యం చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ఇది తన మూలాలకు, ప్రజలకు ఇచ్చే గౌరవమని స్పష్టం చేశారు. వచ్చే జాతర నాటికి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మేడారం చుట్టుపక్కల ఉన్న రోడ్లను వెడల్పు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, త్వరలో రాబోయే గోదావరి పుష్కరాల గురించి ములుగు జిల్లా పరిధిలో చేపట్టాల్సిన పనులపై అధికారులతో త్వరలోనే సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

# అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయండి: బండి



కరీంనగర్ : మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ శ్రేణులు కష్టపడి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.'నేను కేసీఆర్‌ని గజగజ వణికించా. నా తలకాయను కేసీఆర్.. ఆరు ముక్కలు చేస్తానని గతంలో అన్నారు. ఆయన సంగతి తేల్చేందుకు ఫామ్‌హౌస్‌కు వస్తానని చెప్పా. ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్‌ను బజార్‌కు లాక్కొచ్చా. కేసీఆర్ మెడలు వంచింది నేనే. నేను ఎవరికీ భయపడను. గడీల నుంచి కేసీఆర్‌ను నేనే బయటకు తీసుకువచ్చా' అని బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు.

# బాపట్ల లో పర్యటించిన సింగపూర్ బృందం : పర్యాటక హబ్ గా మారనున్న సూర్యలంక బీచ్

**రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 03:**
రానున్న ఐదేళ్లలో బాపట్ల పర్యాటక హబ్ గా మారనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అమరావతి ఆర్థిక మండలిలో భాగంగా జిల్లాలో అభివృద్ధి చేస్తున్న పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందం మంగళవారం జిల్లాకు చేరుకుంది. కలెక్టరేట్ కు వచ్చిన సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందానికి జిల్లాలోని అధికారులు పూల మొక్కలతో ఘనంగా ఆహ్వానం పలికారు. బాపట్ల జిల్లా భౌగోళిక స్వరూపం, వ్యవసాయ, ఆక్వా సాగుపై ఆధారపడిన పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులు, పర్యాటక రంగం అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందానికి జిల్లా కలెక్టర్ వివరించారు. కోస్తా తీర ప్రాంతమైన బాపట్ల జిల్లాకు వ్యవసాయం, ఆక్వా రంగాల ద్వారా ఏడాది



టర్నోవర్(ఏడాది అమ్మకాల విలువ) రూ.77,579 కోట్లు ఉందని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లా ప్రజల తలసరి ఆదాయం రూ.రెండు లక్షల 42 వేల 502 లు ఉందన్నారు. వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ బాపట్ల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుతం 20 మండలాలు ఉన్న జిల్లా 12 లక్షల 90 వేల 893 మంది జనాభాతో విస్తరించి ఉందని కలెక్టర్ చెప్పారు. 892 కిలోమీటర్ల మేర ప్రధానమైన రహదారులు ఉండగా, 357కిలోమీటర్లు రాష్ట్రీయ రహదారులు ఉన్నాయన్నారు. జల వనరులు అధికంగా ఉన్న బాపట్ల జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని మాస్టర్ ప్లాన్ రూపొందించామన్నారు. 5 బీచ్ లు అనుసంధానిస్తూ రహదారులు నిర్మించడం ఇందులో భాగమన్నారు. గుంటూరు నుంచి నిజాంపట్నంకు, పిడుగురాళ్ల నుంచి చీరాల వాడరేవుకు జాతీయ రహదారులు నిర్మాణంలో ఉన్నాయన్నారు.స్వదేశీ దర్శన్ 2.0 ప్రాజెక్టు పేరుతో రూ.97.52 కోట్లతో సూర్యలంక బీచ్ ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. హౌస్ బోటింగ్ ద్వారా పర్యాటకులు 5 కిలోమీటర్లు బోట్ లో ప్రయాణించేలా పేరలి కెనాల్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కెనాల్ మడ అడవుల మధ్యలో వెళ్తుందని, దీంతో పర్యాటకులు మరింత ఆహ్లాదం, అనుభూతి పొందేలా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి అత్యధికంగా పర్యాటకులు వస్తారని వివరించారు. హైదరాబాదు నుంచి బాపట్ల వరకు కారవాన్ ఏర్పాటు జరిగిందన్నారు. అత్యంత తక్కువ ధరలోనే పర్యాటకులు సందర్శించే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. సూర్యలంక బీచ్ వద్ద రెండు కిలోమీటర్ల విస్తీర్ణంలో పర్యాటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతి అత్యంత సమీపంలో ఉన్నందున సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. దీంతో పర్యాటకులు సంఖ్య మరింత పెరగనుందన్నారు. ఒక్కొక్క వ్యక్తికి 55 లీటర్ల చొప్పున సురక్షితమైన తాగునీటిని ట్యాప్ కనెక్షన్ల ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి 18 మండలాలకు జలవనరులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా బాపట్లలో 4.21 లక్షల మెట్రిక్ టన్నుల ఆక్వా ఉత్పత్తి జరుగుతుందని, ఆక్వా సాగు విస్తీర్ణం రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా ఆరవ స్థానంలో నిలిచిందన్నారు. దేశంలో గోవా బీచ్ మాదిరిగా బాపట్ల సూర్యలంక బీచ్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం అభినందనీయమని దక్షిణాసియా మిడ్డిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా, సింగపూర్ మినిస్ట్రీ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చాంగ్ తెలిపారు. అమరావతి ఆర్థిక మండలి అభివృద్ధిలో భాగంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో అధికారుల భాగస్వామ్యం అమోఘం అన్నారు. జల వనరులు జిల్లాలో ఉన్నప్పటికీ పర్యాటక ప్రాంతంలో తాగునీరు సమృద్ధిగా సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలతో ముందుకు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. పి పి టి ద్వారా అభివృద్ధిపై రూపొందించిన ప్రణాళిక చాలా బాగుందన్నారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి జల వనరులను తెచ్చేందుకు సిద్ధం చేసిన ప్రణాళిక అద్భుతంగా ఉందని, ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆక్వా ఉత్పత్తులు బాపట్లలో అత్యధికంగా ఉండడం, ఇక్కడ నుంచి అమెరికా




దేశానికి సైతం ఎగుమతి చేయడం అభినందనీయమన్నారు. అక్కడి ప్రభుత్వం నుంచి నేరుగా క్రయవిక్రయాలు జరుగుతున్నాయా...? లేదా ఏజెంట్లు, బయ్యర్లు వస్తున్నారా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్య సంపద అధికంగా ఉత్పత్తి జరుగుతున్న నేపథ్యంలో నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయా, ప్రాసెసింగ్ యూనిట్లు సామర్థ్యంపై వివరాలు తెలుసుకున్నారు. బాపట్ల సూర్యలంకకు కారవాన్ ఏర్పాటు కావడం చాలా శుభ పరిణామం అన్నారు. బీచ్ ల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో సింగపూర్ ఎకానమిక్ కన్సల్టెంట్ ప్రైస్ సీఈవో చూతోక హిమ్, సింగపూర్ కోపరేషన్ ఎంటర్ ప్రైజ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ త్యాలైన్ చీవో, సింగపూర్ సస్టైనబిలిటీ స్టాటజిక్ ప్రాజెక్ట్ సీనియర్ మేనేజర్ నిషశర్ధ, రాష్ట్ర ఆర్థిక ఘనంగా శాఖ డైరెక్టర్ బి గోపాల్, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్‌ను తిప్పి కొట్టాలి



రాయల్ జర్నలిజం (పర్చూరు), ఫిబ్రవరి 03: దేశంలో, రాష్ట్రంలో లేబర్ కోడ్స్ అమలును తిప్పి కొట్టాలని జిల్లా సిఐటియు నాయకులు బి. హనుమంతరావు తెలిపారు. మంగళవారం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు నాయకులు సిడిపిఓ జి.సుభద్ర కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ దేశవ్యాప్తంగా అమలుకు వచ్చినందువల్ల 29 కార్మిక చట్టాలు రద్దయ్యాయని తెలిపారు. కేరళ రాష్ట్రం ఒకటే లేబర్ కోడ్స్ అమలకు నిరాకరించిందని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం లేబర్ కొడ్స్ కు అనుకూలంగా మద్దతు తెలిపిందని చెప్పారు. కార్మిక వర్గాన్ని మరింతగా దోపిడీ చేయడానికి ఇప్పుడున్న చట్టాలు అడ్డుస్తున్నాయి ఉద్దేశంతో లేబర్ కొడ్స్ ను అమలులోకి తెచ్చిందని ఎద్దేవా చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం చెల్లించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని అదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే.శ్రీనివాసరావు అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి తాళ్లూరి రాణి, ప్రాజెక్టు అధ్యక్షురాలు బి భాగ్యం, బి జోస్నా, వెంకటలక్ష్మి, పి.రమాదేవి ,తదితరులు పాల్గొన్నారు.

# గోవా బీచ్ స్థాయిలో సూర్యలంక బీచ్ మరింత అభివృద్ధి



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 03:
గోవా బీచ్ స్థాయిలో సూర్యలంక బీచ్ ను అభివృద్ధి చేస్తున్నామని, వచ్చే ఐదేళ్లలో అతిపెద్ద పర్యాటక ప్రాంతంగా బాపట్ల మారిపోతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. సూర్యలంక బీచ్, పాండురంగాపురం బీచ్ లను సింగపూర్ ప్రభుత్వ అధికారుల బృందం, జిల్లా కలెక్టర్ కలిసి మంగళవారం పర్యటించారు. సూర్యలంక బీచ్ లో జరుగుతున్న స్వదేశీ దర్శన్ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను పరిశీలించారు. సూర్యలంక బీచ్ గుంతలు లేకుండా సజావుగా సురక్షితమైన ప్రాంతమని చెప్పారు. సున్నితమైన సన్న ఇసుక, పరిశుభ్రంగా ఉండే బీచ్ సూర్యలంక కావడం దీని ప్రత్యేకత అని వివరించారు. రైలు, బస్సులు సౌకర్యం జిల్లా కేంద్రానికి ఉండగా, అక్కడి నుంచి కేవలం ఎనిమిది కిలోమీటర్ల దూరంలో సూర్యలంక బీచ్ ఉండడం పర్యాటకులకు అనువైన ప్రాంతంగా చెప్పారు. భారత వైమానిక దళం సూర్యలంక బీచ్ కు సమీపంలో ఉండడం సురక్షిత ప్రాంతం అన్నారు. ఇక్కడ ఒంటెలు, గుర్రాలపై స్వారీ చేయడం సందర్శకులను ఎంతగానో ఆకర్షిస్తాయన్నారు. ప్రతిరోజు సాధారణంగా సూర్యలంక బీచ్ కు మూడు నుంచి నాలుగు వేలమంది పర్యాటకులు వస్తుంటారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వదేశీ దర్శన్ కింద సూర్యలంక బీచ్ ను అభివృద్ధి చేస్తున్నాయన్నారు. ఎంతోకాలంగా ఎండు చేపలు, ఎండు రొయ్యల విక్రయాలు, సముద్ర జలాల నుంచి లభించే తాజా ఆహార పదార్థాలు ఇక్కడ లభిస్తాయన్నారు. పర్యాటకులను కనువిందు చేసే అనువైన ప్రాంతం ఈ బీచ్ కావడంతోనే సెప్టెంబర్ లోగా అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వర్ణించారు. పార్కు, అంతర్గత రహదారుల నిర్మాణం, దుకాణాలు, పర్యాటకులను అలరించే వివిధ నిర్మాణాల గురించి ఆయన తెలిపారు. బయో ఫ్లాగ్ టెక్నాలజీతో చేపట్టిన రొయ్యల సాగు యూనిట్ ను కలెక్టర్, సింగపూర్ అధికారుల బృందం పరిశీలించింది. అడవి పంచాయతీలో సురేష్ అనే ఆక్వా రైతు 5 ఎకరాలలో ప్రారంభించిన రొయ్యల సాగు పరిశ్రమను బృందం పరిశీలించింది. పర్యావరణానికి ఎలాంటి హాని లేని బయో ఫ్లాగ్ టెక్నాలజీతో నూట ఇరవై మిలియన్ రొయ్య పిల్లల ఉత్పత్తి ఒకేసారి చేపట్టడం అభినందనీయమని దక్షిణాసియా మిడ్డిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా, సింగపూర్ మినిస్ట్రీ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చాంగ్ తెలిపారు. సదరు రైతు సురేష్ తో సింగపూర్ అధికారులు మాట్లాడారు. ఈ సాగు వల్ల లాభనష్టాలను అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, అధిక దిగుబడులు వచ్చే నూతన విధానంలో ప్రభుత్వం సహాయంపై ఆరా తీశారు. ఇక్కడ ఉత్పత్తి చేసే రొయ్య పిల్లలను వివిధ ప్రాంతాలకు విక్రయించడం, తదుపరి రొయ్య సాగుతో ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏడాదికి ఐదుసార్లు పంట చేతికి వస్తుందని, ప్రభుత్వం సహాయంతోనే ఈ సాగు చేస్తున్నానని రైతు వివరించారు. స్థానిక ప్రజలు రొయ్యల వినియోగం తక్కువగానే ఉంటుందని కలెక్టర్ కు విన్నవించారు. పర్యటనలో సింగపూర్ ఎకానమిక్ కన్సల్టెంట్ ప్రైస్ సీఈవో చూతోక హిమ్, సింగపూర్ కోపరేషన్ ఎంటర్ ప్రైజ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ త్యాలైన్ చీవో, సింగపూర్ సస్టైనబిలిటీ స్టాటజిక్ ప్రాజెక్ట్ సీనియర్ మేనేజర్ నిషశర్ధ, రాష్ట్ర ఆర్థిక ఘనంగా శాఖ డైరెక్టర్ బి గోపాల్, ఆర్ డి ఓ పి గ్లోరియా, మత్స్య శాఖ జెడి శ్రీనివాస్ నాయక్, డిడి గాలి దేముడు, తదితరులు ఉన్నారు.

# పి జి ఆర్ ఎస్,రీసర్వే, మ్యుటేషన్, వెబ్ ల్యాండ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి

*జిల్లాలో రీ సర్వే జరుగుతుంది: e పాస్ బుక్స్ పెండింగ్ లేకుండా చూడాలి*

*e కె వై సి పెండింగ్ లేకుండా చూడాలి: ఆర్ ఓ ఆర్ కేసులు పెండింగ్ లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్*

రాయల్ జర్నలిజం (బాపట్ల),ఫిబ్రవరి 03 :
పి జి ఆర్ ఎస్,రీసర్వే, మ్యుటేషన్, వెబ్ ల్యాండ్ పై రెవిన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. రెవిన్యూ అంశాలకు సంబంధించి మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ భావన,డి ఆర్ ఓ.జి.గంగధర్ గౌడ్ తో కలసి,జిల్లా లో జరుగుతున్న రెవిన్యూ సేవలు,పి జి ఆర్ ఎస్,రీసర్వే, మ్యుటేషన్, వెబ్ ల్యాండ్,ఆర్ ఓ ఆర్,వ -పాస్ బుక్స్,వ -కే వై సి,రీ సర్వే తదితరులు అంశాలపై ఆర్డీఓ లు,తహాశీల్దార్లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాలా మంది అధికారులు వస్తుంటారు పోతుంటారు ప్రజలకు మంచి చేస్తే ఇప్పటికి గుర్తు పెట్టుకుంటారాని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న రెవిన్యూ సేవలో ముఖ్యమైనవి పి జి ఆర్ ఎస్,రీసర్వే, మ్యుటేషన్, వెబ్ ల్యాండ్ పై రెవిన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. రీ సర్వే బాగా చేయాలని రీ సర్వే సంబంధించి ప్రజా సానుకూలత బాగుండే విధంగా మండల గ్రామస్థాయి అధికారులు పనిచేయాలన్నారు. ఆర్డీఓల పరిధిలోని ఉన్న మండలంలో




ఆర్డీఓలు పర్యటించి పరిశీలించాలని, అదే విధంగా మండల పరిధిలో ఉన్న గ్రామాలలో తాసిల్దారులు వెళ్లి గ్రామస్థాయిలో పరిశీలించాలని, అప్పుడే రెవెన్యూ సమస్యలు తొందరగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు.పి జి ఆర్ ఎస్,రీసర్వే, మ్యుటేషన్, వెబ్ ల్యాండ్ రీ సర్వే, వ పాస్ బుక్స్,వ కె వై సి, ఆర్ ఓ ఆర్ కేసులు, పట్టాదారు ఆధార్ సీడింగ్ వంటివి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.ఆర్ ఓ ఆర్ కేసులు షెడ్యూల్ వేసుకొని పరిష్కరించాలని తహాశీల్దార్లను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు, తహాశీల్దార్లు, ఆర్ ఎస్ డిటీలు,మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై అవగాహన కల్పించాలి



రాయల్ జర్నలిజం (వేమూరు), ఫిబ్రవరి 03:
చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్రాఫ్ట్ ప్రోగ్రాం మేనేజర్ లక్ష్మీ ప్రసన్న తెలియజేశారు. మంగళవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటైన సదస్సులో క్రాఫ్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ బాల్యవివాహాల కారణంగా తక్కువ వయసులో గర్భం దాల్చడం వల్ల ఎదుర్కొనే సమస్యల గురించి యువతీ యువకులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మస్తాన్ వలి పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ రత్నకుమారి, సూపర్వైజర్ పున్నారావు, శ్రీనివాసరావు, క్రాఫ్ట్ కోఆర్డినేటర్లు సుధా, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఈనెల 12వ తేదీ సమ్మెను జయప్రదం చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 03:
అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల కి కనీసవేతనాలు అమలు చేయాలి అని దేశవ్యాప్తంగా బడ్జెట్ పెంపుదల అమలుచేయాలి అని, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు గా బాపట్ల ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద మంగళవారం నిరసన చేపట్టారు . ఈ నెల 12వ తేదీ సమ్మెలో అంగన్వాడీలు పాల్గొని జయప్రదం చేయాలి అనిపిలుపునిచ్చారు. సిఐటియు బాపట్ల జిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాలు పెంపుదల కోసం ప్రాజెక్ట్ కార్యాలయాలు వద్ద ఆందోళనలు పిలుపులో బాగంగా ఐసిడిఎస్ బాపట్ల ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద చేతుల పిడికిలి బిగబట్టి నిరసన చేపట్టటం జరిగిందన్నారు.ఐసిడిఎస్ కి ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు తగ్గించటం వల్ల సరైన మౌలిక సదుపాయాలు, మంచి నాణ్యమైన ఆహారం, ఐసిడిఎస్ వ్యవస్థలో భాగమైన వర్కర్లు,హెల్పర్లు సరైన వేతనాలు,ఉద్యోగ భద్రత కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి,ప్రధానంగా అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ సామాజిక భద్రత సౌకర్యాలు అమలుచేయాలి అని కోరారు.అంగన్వాడీలకు రూ 26,000 కనీసవేతనాలు, రూ 10,000 పెన్షన్ చెల్లించాలి అని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గ్రాట్యుటీ చట్టం అమలుచేయాలి. ఐసిడిఎస్ ప్రైవేటీకరించరాదు. ఎఫ్ఆర్ఎస్ యొక్క ఇ-కెవైసి పేరుతో లబ్ధిదారులను తొలగించరాదు. డిజిటలైజేషన్ ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లను వేధించకూడదు అన్నారు. ఐసిడిఎస్ కు సంబంధం లేని అదనపు పనులైన పెన్షన్ పంపిణీ లాంటి ఇతర పనులు అప్పగించరాదు అన్నారు .ఈ కార్యక్రమంలో రేపల్లె ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శైల శ్రీ, కార్యదర్శి హేమమాలిని, కోశాధికారి సీత తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ ఎంతో ఉపయోగకరం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 03:
శక్తి యాప్ మహీళలకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై ఏ. హరిబాబు విద్యార్థులకు తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి మోయిన్, చీరాల టూ టౌన్ సీఐ బి. నాగభూషణం సూచనలతో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపేటలో గల మదర్ థెరిసా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళవారం చట్టాలు, శక్తి యాప్‌పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల రెండవ పట్టణం ఎస్సై వి. రాంబాబు, శక్తి బృందం ఎస్ఐ ఏ. హరిబాబు మాట్లాడుతూ శక్తి యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యాప్ ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు, మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియాలో ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని చెప్తూనే హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112, 181,1091,1098 కు సమస్య వచ్చినప్పుడు కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల చట్టం, మహిళల రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ కానిస్టేబుల్ కే. సుబ్బారావు, పాఠశాల కరస్పాండెంట్ ఎన్. కుర్పా, విష్ణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 03:
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కఠారిపాలెం హైస్కూలు హెచ్ఎం కె. పద్మావతి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఐటీసీ ప్రథమ్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం తరుపున మండలంలోని కఠారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠసాలలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కూరగాయల విత్తనాలు నాటారు. కార్యక్రమంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ సీఐఎం ఆనందరాజు, ఎంటీ రమేష్, కె. రేణుకారావు, కె. సుబ్బారావు, జి. శ్రీనివాసులు, కె. రవీంద్రబాబు, జి. సుబ్బారావు, కెవి. నారాయణరావు, ఎస్ ఎస్. శ్రీనివాస్, జి. శ్రీమన్నారాయణ, డి. నారాయణరెడ్డి, పీడీ లలితాంబ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లు సమ్మె నోటీసు అందజేత



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 03:
ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో వేటపాలెం మండలంలోని రెండు పీహెచ్‌సీలలో పని చేస్తున్న ఆశా వర్కర్లు మమంగళవారం వేటపాలెం, పందిళ్లపల్లి పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వై. స్వాతి కిరణ్, డాక్టర్ వై. జయకుమార్ లకు సమ్మె నోటీసీ అందజేశారు. ఆశా వర్కర్ల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం. వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ ఆశా, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్వర్కర్స్ ని ఆశాలుగా మార్పుచేయాలని, కేంద్రప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన లేబర్కోడ్స్ రద్దుచేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలి అన్న డిమాండ్ల సాధన కోసం కేంద్ర కార్మిక సంఘాల ఇచ్చిన పిలుపు లో భాగంగా 2026 ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొంటారని తెలియజేశారు. కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగసంస్థలు పరిరక్షించాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా పేదప్రజలకు ఆరోగ్యసేవలు అందిస్తున్న ఆషాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలని అన్నారు. ప్రభుత్వం వీరిసేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించాలని ఇతరసౌకరక్యాలు కల్పించాలని కోరారు. లేబర్ కోడ్స్ రద్దుచేయాలి, కార్మిక చట్టాలను పటిష్ట పరిచి అమలు చేయాలని అన్నారు. ఆశాలను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలి అని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్చాలి. సమాన వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించాలిఅని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలి. దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలిఅని, చట్టబద్ధమయిన సౌకర్యాలు ల్పించాలి, సంక్షేమ పథకాలు అమలుచెయ్యాలి. ఆరోగ్య రంగానికి జిడిపి లో 6% నిధులు కేటాయించాలి అన్న డిమాడ్ లతో కూడిన సమ్మే నోటీసు ను అందజేశారు. కార్యక్రమంలో కే. రాణి.,పి. శారద ఏ. మాణిక్యం, డి. కోట మహాలక్ష్మి, కే. సౌభాగ్యం, పీ.వీ. విజయ కుమారి, పీ. లీలభవాని, కే. సుకుమాల తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్ర్రాల్లో పిల్లల హాజరు పెంచాలి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 03:
అంగన్వాడీ కేంద్రాల పిల్లల హాజరు శాతం పెంచాలని వేటపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో టి. ఝాన్సీ అంగన్వాడీ కార్యకర్తలను ఆదేశించారు. మండల కాంప్లెక్స్‌లోని ఐసిడిఎస్ సమావేసపు హాలులో సీడీపీవో ఆధ్వర్యంలో వేటపాలెం ప్రాజెక్టు సమావేశం మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలకి నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ టి. ఝాన్సీ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకి ప్రభుత్వం నుండి వచ్చే ఫోన్ కాల్స్, సేవా సేతు గురించి తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చేటువంటి పౌష్టికాహారము సకాలంలో గర్భవతులకి బాలింతలు, ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు ఫేస్ కేప్చరింగ్ ద్వారా ఇవ్వాలని తెలియజేశారు. గర్భవతులు. బాలింతలు. పిల్లలకి అభ ఐడి, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకి అపార్ ఐడీలు పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరికి ఆధార్ కచ్చితంగా ఉండాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలు 9 గంటల నుండి నాలుగు గంటల వరకు పనిచేయాలని, పిల్లల నమోదు హాజరు శాతం పెంచాలని చెప్పారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద గర్భవతుల్ని, బాలింతల్ని అర్హులైన వారిని గుర్తించి రిజిస్ట్రేషన్స్ చేయాలని చెప్పారు. ప్రీ స్కూల్ పిల్లలు ప్రతిరోజు వచ్చే వీడియోస్ చూసి బుక్స్, అసెస్మెంట్ కార్డ్స్ పూర్తిచేయాలని ప్రథమ్ కోఆర్డినేటర్ త్రివేణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్, ప్రథమ్ టీము, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగవరపమ్మ దేవస్థాన హుండీ లెక్కింపు

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 03:
మండలంలోని రావూరిపేట శివారులో వేంచేసిఉన్న శ్రీ కనకనాగవరపమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు మంగళవారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరు నెలలకు రూ. 3, 54, 907 ఆదాయం వచ్చిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వలేటి ఆంజనేయులు, ధర్మకర్తలు యర్రా శివనాగమల్లేశ్వరి గుత్తి వీరప్రసాద్, గోవిందు సుబ్బారావు, చప్పిడి వెంకట్రావు, మాజీ ధర్మకర్త బండ్ల వెంకటేశ్వరరావు (బాబు), ఈఒ పోతిని శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రామాయపట్నం పోర్టును సందర్శించిన సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు

**రాయల్ జర్నలిజం (ఒంగోలు) ఫిబ్రవరి 3:**



రామాయపట్నం పోర్టును సింగపూర్ నుంచి వచ్చిన ప్రభుత్వ ప్రతినిధులు మంగళవారం సందర్శించారు. అమరావతి ఎకనామిక్ రీజియన్లో భాగంగా ప్రకాశం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వీరు వచ్చారు. ఇందులో భాగంగా తీర ప్రాంతంలో కీలకమైన ఈ పోర్టు నిర్మాణ పురోగతిని పరిశీలించి నిర్వహణ సామర్థ్యం, లభించే ఉపాధి అవకాశాలు, విస్తరణ ప్రణాళికలు, దీని ఆధారంగా చుట్టుపక్కల జరిగే అభివృద్ధి, పోర్టుకు అనుసంధానమైన రోడ్డు, రైలు రవాణా సౌకర్యాల గురించి పోర్టు అధికారులతోనూ, భూ సేకరణ అధికారులతో చర్చించారు. ఆ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు తెలియజేయగా సింగపూర్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బృందంలో సింగపూర్ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డ్ తరఫున ఎకనామిక్ కన్సల్టెంట్ చువా ( రిటైర్డ్ ), సింగపూర్ కోఆపరేషన్ ఎంటర్ప్రైస్ తరఫున థాయ్, నిషా, వాణిజ్య - పరిశ్రమల శాఖ తరఫున ఫ్రాన్సిస్ ఉన్నారు. కాగా ఈ వివరాలను తెలియజేసిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి .బి.చిన ఓబులేసు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్, ఏపీ మ్యారీ టైం బోర్డు ఈ.ఈ. శివరాం, పోర్టు టెక్నికల్ డైరెక్టర్ సుధాకర్ రావు, ఇతర అధికారులు ఉన్నారు.

# రాష్ట్రంలో రీ సర్వే

రాయల్ జర్నలిజం (ఒంగోలు) ఫిబ్రవరి 3:





పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పటిష్టంగా పంపిణీ జరిగేలా చూడాలని సిసిఎల్ఎ ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి, జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో రీ సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల రెండవ విడత పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ తో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, డిఆర్ఓ లు, ఆర్డీఓ లతో రాష్ట్ర భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. రైతులకు ఎక్కడా ఏ సమస్య రాకుండా పాస్ పుస్తకాల పంపిణీని పూర్తిచేయాలన్నారు.ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఎస్ఈ ఇరిగేషన్ వరలక్ష్మి, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# మల్లన్నకు తలపాగా సమర్పణ దేవాంగుల అదృష్టం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 03:
శ్రీశైల మల్లన్నకు తలపాగా సమర్పణ దేవాంగ ప్రజల అదృష్టమని ఆప్కో చైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భంగా మహాశివరాత్రి రోజున శ్రీ మల్లిఖార్జున స్వామివారికి పాగలంకరణ కొరకు తలపాగా స్వంత మగ్గము మీద నేపిస్తున్న దేశాయిపేట వాస్తవ్యులు, బాపట్ల జిల్లా దేవాంగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బూసం శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన తలపాగాను ఆమె మంగళవారం పర్యవేక్షించి మగ్గము నేసి ఆనందం వ్యక్తం చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఏపీ చరిత్రలో సరికొత్త అధ్యాయం.. ఈ నెల 6న కీలక ఘట్టం..



అమరావతి :ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది.. చంద్రబాబు కలల ప్రాజెక్టుకు సంబంధించి కీలక ముందడుగు పడబోతోంది. ఈ నెల 6న అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మాణాలకు సంబంధించి భూమిపూజ చేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్షించారు. ఈ నెల 6న ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అమరావతిలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు కలల ప్రాజెక్ట్ క్వాంటమ్ వ్యాలీ దిశగా మరో కీలక ముందడుగు పడింది. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మాణాలకు సంబంధించిన భూమిపూజకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ నెల 6న ఉదయం 11 గంటలకు అమరావతిలోని ఉద్దండరాయునిపాలెం సమీపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రతిష్మాత్మకంగా నిర్మించనున్న క్వాంటమ్ వ్యాలీ నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్ట్ కోసం ఏపీ ప్రభుత్వం 50 ఎకరాల భూమిని కేటాయించిన సంగతి తెలిసిందే.మరోవైపు అమరావతిలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ పేరుతో ఓ యూనివర్శిటీ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఐటీశాఖ ప్రతిపాదనపై ఇవాళ జరిగే కేబినెట్ సమావేశంలో చర్చిస్తారు. ఈ వర్శిటీలో స్కూల్ విద్యార్థుల నుంచి పీజీ వరకు ఏఐలో విద్యా బోధన ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ రానుండటంతో ఈ వర్శిటీ అనుబంధంగా ఉంటుందని చెబుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఓ గేమ్ ఛేంజర్ అంటోంది ప్రభుత్వం. ఇటీవల 14మంది ప్రముఖ నిపుణులతో రెండు కమిటీలను కూడా నియమించిన సంగతి తెలిసిందే. రాబోయే రోజుల్లో మరిన్న కంపెనీలను ఆకర్షించాలని భావిస్తు న్నారు. రాబోయే రోజుల్లో భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలు రావడం ఖాయం అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అందరూ క్వాంటమ్ టెక్నాలజీపై ఫోకస్ పెట్టారని చంద్రబాబు చెబుతున్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారబోతోందన్నారు. ఏకంగా లక్ష మంది నిపుణుల తయారీ లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఇప్పటికే క్వాంటమ్ శిక్షణకు సంబంధించి 50వేలమంది విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు రిజిస్టర్ చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. రాబోయే రోజుల్లో క్వాంటమ్ టెక్నాలజీపై మరింత ఫోకస్ పెడతామన్నారు. ఒకవేళ ఎవరైనా క్వాంటం టెక్నాలజీ ద్వారా నోబుల్ ప్రైజ్ దక్కించుకుంటే వారికి రూ.100 కోట్లు నజరానా ఇస్తామని చంద్రబాబు ప్రకటిం చిన సంగతి తెలిసిందే. అంతేకాదు ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీని రూపొం దించిన విషయం తెలిసిందే. అభివృద్ధి, స్టార్టప్‌ల ఏర్పాటును ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.

# రెండ్రోజులు ఉచితం, రూపాయి కట్టక్కర్లేదు





అమరావతి :శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై కీలక సమీక్ష నిర్వహించారు. దేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోంమంత్రి అనిత, ఆర్ అండ్ బీశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో పాటూ అధికారులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అధికారులు మంత్రులకు వివరించారు. అయితే బ్రహ్మోత్సవాల సమయంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రులు తెలిపారు. భక్తులకు నాలుగు రోజుల పాటూ ఉచితంగా లడ్డూలు పంపిణీ చేస్తారు. అలాగే మూడు రోజుల పాటూ టోల్‌గేట్ల దగ్గర రుసుము వసూలు చేయరు.శ్రీశైలం మల్లన్న క్షేత్రం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ఈ నెల 8 నుంచి 18 వరకు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. ఈ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనితలు సమీక్షించారు. భక్తులకు బ్రహ్మోత్సవాలలో గొప్ప అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తామని.. దర్శనం క్యూలైన్లలో భక్తుల కోసం అల్పాహారం, పాలు, బిస్కెట్లు, మంచినీళ్లు అందిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో నాలుగు రోజుల పాటు భక్తులకు ఉచిత లడ్డూలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈసారి బ్రహ్మోత్సవాలకు 1.50 లక్షలమంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. శ్రీశైలానికి వాహనాల్లో వచ్చే భక్తులకు మరో తీపికబురు చెప్పారు. ఈ నెల 14, 15 తేదీల్లో శ్రీశైలం దగ్గర అన్ని టోల్‌గేట్ల దగ్గర రుసుము వసూలు చేయరని తెలిపారు. భక్తుల వాహనాలకు ఎలాంటి రుసుము వసూలు చేయొద్దని మంత్రి ఆదేశించారు. వీఐపీ దర్శనాలకు వచ్చే వారికి టైంస్లాట్ పాటించాలన్నారు. అలాగే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న శివసేవకులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు. పాదయాత్రగా వచ్చే భక్తుల్ని ఈ నెల 4 నుంచి నల్లమల మీదుగా అనుమతిస్తారు.. వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందుగానే హాకర్స్, తోపుడు బండ్ల వ్యాపారుల రోడ్డు పక్కన లేకుండా చూడాలని సూచనలు చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పోలీస్, ఆర్టీసీ, ఆర్‌అండ్‌బీ అధికారులు ట్రాఫిక్ పరిస్థితిని పర్యవేక్షిస్తారన్నారు. ఈ ఏడాది శ్రీశైలం మల్లన్న బ్రహ్మోత్సవాలలో బందోబస్తు కోసం మూడు వేల మంది పోలీసులు రాబోతున్నారని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో చంటి పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య సేవలు అందించేందుకు సిబ్బందిని నియమించాలని.. అత్యవసర సమయాల్లో సేవల కోసం అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక నిఘాలో భాగంగా డ్రోన్ పెట్రోలింగ్ విధానం అమలు చేస్తారు.. 24 గంటలు లైవ్ స్ట్రీమింగ్‌తో పోలీసులు కంట్రోల్ రూంలో పర్యవేక్షణ ఉంటుందని పోలీసులు తెలిపారు.

# కూరగాయలు, పండ్లు హోమ్ డెలివరీ.. జస్ట్ రూ.39 మాత్రమే, పూర్తి వివరాలివే




అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినూత్న ఆలోచన చేసింది. ప్రజలకు తక్కువ ధరకే కూరగాయలు, పండ్లు హోం డెలివరీ చేస్తోంది. రైతు బజార్ల నుంచి ఫ్రెష్ కూరగాయలు ఇంటికి తీసుకొచ్చి ఇస్తారు. ముందుగా విశాఖపట్నంలో పైలట్ ప్రాజెక్ట్ కింద అమలు చేశారు. విజయవంతం కావడంతో ఇప్పుడు నగరంలోని మరికొన్ని రైతు బజార్లలో కూడా అమలు చేస్తున్నారు. డిజి రైతు బజార్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.రోజులు మారాయి.. ఒకప్పుడు ఏం కావాలన్నా మనం బయటకు వెళ్లి తెచ్చుకోవాల్సిందే.. ఇప్పుడు ఏం కావాలన్నా సరే ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే చాలు నిమిషాల్లోనే ఇంటికి తెచ్చిస్తున్నారు. బట్టలు, ఫుడ్, ఇంట్లో కావాల్సిన సరుకులు, మొబైల్స్, ఇలా చెప్పుకుంటే పోతే ఏదైనా సరే ఇంటికే డోర్ డెలివరీ చేస్తున్నారు. మార్కెట్‌లో రకరకాల యాప్‌లు అందుబాటులో ఉన్నాయి.. ఎన్నో రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఏపీ ప్రభుత్వం కాస్త భిన్నంగా ఆలోచించింది.. రైతు బజార్ల నుంచి కూరగాయల్ని, పండ్లను కూడా డోర్ డెలివరీ చేయాలని నిర్ణయించింది. ముందుగా పైలట్ ప్రాజెక్ట్ కింద విశాఖపట్నంలో ప్రారంభించగా సక్సెస్ అయ్యింది. తాజాగా నగరంలోని మరికొన్ని రైతు బజార్లలో కూడా ఈ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.విశాఖ నగరంలోని ఎంవీపీ కాలనీలో రైతు బజార్ ఉంది. ముందుగా అక్కడ ఆన్‌లైన్ డోర్ డెలివరీ ప్రాజెక్టను ప్రారంభించారు. ట్రయల్ రన్‌లో భాగంగా నెల రోజుల పాటూ కూరగాయల్ని ఎలాంటి ఛార్జీలు (డెలివరీ చేసినందుకు) లేకుండా ఉచితంగానే ప్రజలకు డోర్ డెలివరీ చేశారు. ప్రతి రోజూ వందమంది వరకు ఆర్డర్ చేసుకుంటున్నారు. ఎంవీపీ కాలనీ రైతు బజార్‌లో ఈ ప్రాజెక్ట్ సక్సెస్ కావడంతో.. తాజాగా మర్రిపాలెం,గాజువాక, గోపాలపట్నం, మధురవాడ, నరసింహనగర్ రైతు బజార్లలో కూడా ఈ సదుపాయాన్ని కల్పించారు. అయితే ఈ సేవలు రైతు బజార్ వేళల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయి. పైన తెలిపిన రైతు బజార్ల నుంచి 5 కిలో మీటర్ల పరిధి వరకు ఈ సేవలు అందిస్తారు. కూరగాయాల్ని డోర్ డెలివరీ చేసినందుకు రూ.39లు వసూలు చేస్తారు.రైతు బజార్ల నుంచి కూరగాయల్ని https://digirythubazaarap.com వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. డిజిటల్ చెల్లింపులు కూడా చేయొచ్చు. ప్రభుత్వం రూపొందించిన ఈ వెబ్‌సైట్‌లో ఓ క్యూఆర్ కోడ్ ఉంది.. దానిని స్కాన్ చేస్తే యాప్ కూడా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం ఉంది. ప్రస్తుతానికి విశాఖపట్నంలోని పలు రైతు బజార్లలో మాత్రమే ఈ సదుపాయం ఉంది.. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని భావిస్తున్నారు. అయితే రైతు బజార్ల నుంచి పంపిస్తున్న కూరగాయలు, పండ్లు నాణ్యంగా అందిస్తే మరిన్ని ఆర్డర్లు వస్తాయని చెబుతున్నారు. అధికారులు ఈ ప్రాజెక్టును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్న?న్నారు. కూరగాయలు, పండ్లు డోర్ డెలివరీ చేసేందుకు ఏపీ మార్కెటింగ్ శాఖ మేషంట్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ నుంచి డెలివరీ బాయ్స్ కూరగాయలు, పండ్లు సరఫరా చేస్తారు. మొత్తం మీద విశాఖపట్నంలో రైతు బజార్ల నుంచి తక్కువ ధరకే కూరగాయలు అందిస్తున్నారు.

# ఏపీలో ప్రజలకు గుడ్‌న్యూస్.. జస్ట్ స్కాన్ చేస్తే భూముల వివరాలు, 'నక్ష' గురించి తెలుసా!



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో నక్ష లాండ్ సర్వే జరుగుతోంది. తాడేపల్లి మంగళగిరి కార్పొరేషన్‌ను పైలట్ ప్రాజెక్ట కింద ఎంపిక చేశారు.. ఈ మేరకు అక్కడ ఈ సర్వే చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ ప్రక్రియను చేపట్టాయి. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వివరాలు సేకరిస్తున్నారు. ఈ సర్వే తర్వాత జస్ట్ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూ వివరాలు తెలుసుకోవచ్చు.ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు, ప్రజలకు శుభవార్త.. ఇకపై భూముల వివరాలు జస్ట్ అలా స్కాన్ చేసి తెలుసుకోవచ్చు. కేంద్రం డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడరైజేషన్ ప్రోగ్రామ్ చేపట్టింది. ఈ మేరకు నక్ష సర్వే చేపట్టారు. ఈ మేరకు పైలట్ ప్రాజెక్ట్ కింద మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్‌ను ఎంపిక చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ నక్ష సర్వేతో భవిష్యత్‌లో ఆస్తులు వివాదాలకు అవకాశం ఉండదని చెబుతున్నారు. ఈ సర్వే తర్వాత భూరికార్డులను డిజిటలైజేషన్‌తో ప్రజలకు అందుబాటులో ఉంటాయి.ఇప్పటికే ఈ నక్ష సర్వేను తాడేపల్లి, మంగళగిరిలో ప్రారంభించారు. ఆంధ్రరత్న కట్ట ప్రాంతం, కొప్పురావుకాలనీలో ప్రస్తుతం సర్వేలో భాగంగా ఇళ్ల యజమానులకు సమాచారం, నోటీసులు ఇచ్చారు. ఈ సమాచారం సేకరించిన తర్వాత పూర్తిస్థాయిలో సర్వేను చేపట్టనున్నారు. మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్‌లో 91,728 ఇళ్లు ఉన్నాయి. ఈ మొత్తం ఇళ్లకు సంబంధించి సర్వే చేయనున్నారు. ఈ సర్వేతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని.. ఆస్తులకు సంబంధించిన వివరాలు ఈజీగా తెలుసుకోవచ్చు అంటున్నారు. ముందు పైలట్ ప్రాజెక్టుగా చేపట్టారు.. ఆ తర్వాత రాష్ట్రంలో కూడా సర్వే నిర్వహించనున్నారు.మొన్నటి వరకు భూమి, ఇళ్లు వంటి ఆస్తులకు సంబంధించిన వివరాలు తెలుసుకోవాలంటే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్లాలి. అదే ఈ నక్ష సర్వే పూర్తి చేసి భూమి, ఇళ్లకు సంబంధించిన రికార్డు డిజిటలైజేషన్ పూర్తి చేస్తే ఈ వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు. ఈ సర్వే తర్వాత క్యూఆర్ కోడ్, ఖఅఱనబవ చీబఎఎవతీతో కూడిన ప్రాపర్టీ కార్డు జారీ చేస్తారు. ఆ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు ఆ భూమి, ఇళ్లకు సంబంధించిన యజమాని వివరాలు, నిర్మాణ స్థలం ఎంత విస్తీర్ణంలో ఉంది, భవన విస్తీర్ణం ఎంత ఉంది అనే వివరాలు కనిపిస్తాయి. ఈ సర్వేకి సంబంధించి సచివాలయాల సిబ్బందికి అవగాహన కల్పించే పనిలో ఉన్నారు. మొత్తం మీద కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు భూములకు సంబంధించి డిజిటలైజేషన్ ప్రక్రియపై ఫోకస్ పెట్టింది.

# ఓ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల తల్లిని కోల్పోయా.. అతడిపై కేసు కూడా పెట్టొద్దని చెప్పా: కలెక్టర్ కన్నీళ్లు

అమరావతి :ఏపీకి చెందిన కలెక్టర్ తన జీవితంలో ఎదురైన ఓ విషాద ఘటనను తలచుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఓ డ్రైవర్ నిర్లక్ష్యంతో తన తల్లి ప్రాణాలు కోల్పోయిందన్నారు. తాను మాత్రం డ్రైవర్‌పై కేసు పెట్టొద్దని చెప్పానన్నారు. తన తల్లి చనిపోయిన సమయంలో.. జీవితం శూన్యం అనిపించిందని చెప్పుకొచ్చారు. తనకు ఎదురైన ఘటన గురించి చెబితే కొందరైనా మారతారనే ఉద్దేశంతోనే ఇక్కడ ప్రస్తావించినట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. ఓ డ్రైవర్ నిర్లక్ష్యంతో తల్లిని కోల్పోయానంటూ నంద్యాల జిల్లా కలెక్టర్ ఎమోషనల్ అయ్యారు. తన జీవితంలో విషాదాన్ని నింపిన ఆ ఘటన గురించి చెబుతూ కన్నీటిపర్యంతమయ్యారు. నంద్యాలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి మంత్రి ఫరూక్‌తో పాటుగా కలెక్టర్ రాజకుమారి కూడా హాజరయ్యారు. రోడ్డు ప్రమాదంలో తన తల్లిని కోల్పోయానంటూ ఉద్వేగానికి లోనయ్యారు. డ్రైవింగ్ చేసే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడమే ప్రతి ఒక్కరూ వారి కుటుంబానికి ఇచ్చే పెద్ద బహుమతి అన్నారు. తన జీవితంలో ఎదురైన ఘటన గురించి చెబితే ఒక్కరైనా మారతారనే ఈ కార్యక్రమానికి హాజరయ్యానన్నారు.'రోడ్డుపై మా అమ్మానాన్న బైక్‌పై వెళుతుంటే.. హెవీ లోడ్‌తో వస్తున్న ఓ లారీ ఢీకొట్టింది. మా అమ్మ ఎగిరిపడడ్డారు.. అక్కడ రోడ్డుపై డివైడర్‌కు తల బలంగా తగిలింది.. మేము ఆమెను బతికించుకోలేకపోయాము. ఆ రోడ్డు ప్రమాదంలో నా తల్లిని కోల్పోయాను.. ఆ రోజు ప్రపంచం మొత్తం నాకు శూన్యంగా అనిపించింది. ఒక లారీ డ్రైవర్ నన్ను, నా అన్నయ్యను అనాథల్ని చేశారా అనిపించింది. లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.. ఆ లారీ డ్రైవర్ నా తల్లిని తిరిగి తీసుకురాలేరు.. కానీ నేను ఆ లారీ డ్రైవర్‌ను శిక్షిస్తే వాళ్ల కుటుంబం ఏమైపోతుందోనని.. కేసు పెట్టొద్దు, వదిలేయమని చెప్పాను. నాకు జరిగిన సంఘటన వేరేవాళ్లకు జరగకూడదనే నేను ఈ కార్యక్రమానికి వచ్చాను' అన్నారు.'ఈ రోజుకు కూడా ఒక కష్టం వస్తే మాట్లాడటానికి నా తల్లి లేదని నేను బాధపడుతుంటాను. ఒక్కసారి ఆలోచించడి.. ఈ బాధను నేను చెబితే ఒక్కరు కాకపోతే, ఇద్దరు మారతారు.. డ్రైవింగ్




చేసే సమయంలో జాగ్రత్త తీసుకుంటారని నేను వచ్చాను. ఈ సందేశం ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్లాలి' అని తన జీవితంలో ఎదురైన విషాదాన్ని చెప్పుకొచ్చారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తల్లి మరణానికి కారణమైన లారీ డ్రైవర్‌ను క్షమించి వదిలేయమని చెప్పడం ఎంతో గొప్ప నిర్ణయం అంటున్నారు. చాలామంది ఈ వీడయో చూసి ఎమోషనల్ అవుతున్నారు.నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది. గత నెలలో విజయవాడలో నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సమగ్ర ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎన్నికల అధికారిగా విశేష సేవలు అందించినందుకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారికి ప్రశంసాపత్రం, జ్ఞాపికతో పాటుగా రూ.20 వేల నగదు పురస్కారాన్ని అందజేశారు. రాష్ట్రస్థాయిలో తనకు ఈ గుర్తింపు జిల్లా పరిపాలనకు గర్వకారణం అన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# బడ్జెట్‌లో తెలంగాణకు గుడ్‌న్యూస్.. 2 గంటల్లో హైదరాబాద్ నుంచి బెంగళూరు: అశ్వినీ వైష్ణవ్




హైదరాబాద్: బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పిందని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి హైస్పీడ్ డైమండ్ కారిడార్ ప్రాజెక్టు ప్రతిపాదనలో ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే.. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లోనే చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈసారి బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5454 కోట్లు కేటాయించినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య నిర్మించనున్న హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టుతో.. మూడు రాష్ట్రల మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం బాగా డెవలప్ అవుతుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు, ప్రాజెక్టులకు సంబంధించి కీలక విషయాలను అశ్వినీ వైష్ణవ్ మీడియాతో పంచుకున్నారు. ఈ 2026-27 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వేల కోసం ఏకంగా రూ.5,454 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ హైస్పీడ్ రైళ్ల ప్రాజెక్టు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు.కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల రైల్వే అధికారులు, అన్ని రాష్ట్రాల మీడియాతో అశ్వినీ వైష్ణవ్ వర్చువల్ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో తాజాగా రైల్వే బడ్జెట్ కేటాయింపులు, హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు, ఆయా రాష్ట్రాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరాలను వెల్లడించారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5454 కోట్లు రైల్వేలకు కేటాయించినట్లు తెలిపారు.హైదరాబాద్ నుంచి ప్రముఖ నగరాలైన చెన్నై, పుణె, బెంగళూరులకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయని వెల్లడించారు. ఈ రైళ్లు అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు కేవలం 2 గంటల్లోనే వెళ్లవచ్చని తెలిపారు. అదే హైదరాబాద్ నుంచి పుణెకు 1.55 గంటల్లోనే.. హైదరాబాద్ నుంచి చెన్నైకి 2.55 గంటల్లో వెళ్లొచ్చని తెలిపారు. ఈ హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పట్టాలపై దూసుకెళ్తాయని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.ఇక ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.10,134 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం రూ. 92,649 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని చెప్పారు. చెన్నై-హైదరాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్.. ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇప్పటికే ఏపీ 100 శాతం ఎలక్ట్రిఫైడ్ రైల్వే లైన్లు కలిగిన రాష్ట్రంగా నిలిచిందని స్పష్టం చేశారు.అదే సమయంలో ఈ బడ్జెట్‌లో తమిళనాడుకు రూ.7,611 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. దక్షిణ భారత నగరాలను కలిపే హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు మార్గాల్లో హైస్పీడ్ డైమండ్ కారిడార్ ప్రాజెక్టును నిర్మించే ప్రతిపాదన ఉన్నట్లు వెల్లడించారు. మరోవైపు.. కర్ణాటక రాష్ట్రానికి రూ. 7,748 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో మొత్తం రూ. 52,950 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు.

# తెలంగాణలోని నిరుద్యోగులకు టీజీపీఎస్సీ బిగ్ అలర్ట్.. ఫిబ్రవరి 25లోపు ఆ పని చేయండి..!




హైదరాబాద్: తెలంగాణలోని నిరుద్యోగులకు టీజీపీఎస్సీ బిగ్ అలర్ట్ ఇచ్చింది. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు.. తమ వన్ టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్)ను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఇటీవలి కాలంలో జరిగిన మార్పుల నేపథ్యంలో ఓటీఆర్‌పై కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఇప్పటివరకు ఓటీఆర్‌లో 31.6 లక్షల మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారని.. ఇప్పుడు వారంతా ఈనెల 25 లోపు అప్‌డేట్ చేసుకోవాలని తెలిపింది.నిరుద్యోగులు వెబ్‌సైట్‌లో తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) కీలక సూచన చేసింది. ఈ సందర్భంగా వన్ టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. నిరుద్యోగ అభ్యర్థులు అందరూ.. డేటాను తప్పనిసరిగా అప్‌డేట్ చేసి.. ధృవీకరించుకోవాలని వెల్లడించింది. తెలంగాణలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ టీజీపీఎస్సీ.. గతంలోనే ఓటీఆర్ విధానాన్ని తీసుకొచ్చింది. ఈ ఓటీఆర్‌లో అభ్యర్థుల వ్యక్తిగత, విద్యకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఒకసారి అప్‌లోడ్ చేస్తే.. ఒక నంబర్ టీజీపీఎస్సీ కేటాయిస్తుంది.ఎప్పుడైనా టీజీపీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తే.. ఆ ఓటీర్ నంబర్‌తో లాగిన్ అయి.. సంబంధిత పోస్ట్‌కు అప్లై చేసుకునే సౌకర్యం కల్పించింది. దీంతో ప్రతీ జాబ్ నోటిఫికేషన్‌కు అభ్యర్థికి సంబంధించిన అన్ని వివరాలను ప్రతీసారి నింపాల్సిన అవసరం ఉండకుండా ఈ ఓటీఆర్‌ను తీసుకువచ్చారు. ఓటీఆర్ నంబర్ ఆధారంగానే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించారు. ఇప్పటివరకు దాదాపు 31.56 లక్షల మంది అభ్యర్థులు ఈ ఓటీఆర్ నమోదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఓటీఆర్ అప్‌డేట్ కోసం టీజీపీఎస్సీ అవకాశం కల్పించింది.ఇటీవల తెలంగాణలో షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ.. అభ్యర్థులు పొందిన విద్యార్హతల్లో మార్పులతోపాటు.. నిరుద్యోగ అభ్యర్థుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం కోసం వచ్చిన వినతుల నేపథ్యంలో ఓటీఆర్‌లో మార్పులు, చేర్పులకు టీజీపీఎస్సీ ఒక అవకాశాన్ని కల్పించింది. ఉద్యోగ నియామక ప్రక్రియలను మరింత వేగంగా పూర్తి చేయడం.. రిజల్ట్స్‌ను ప్రకటించడం, అపాయింట్‌మెంట్ ఆర్డర్లను సకాలంలో ఇవ్వడం, డేటాలో తేడాలు, సరిగా లేని దరఖాస్తుల వల్ల కలిగే ఆలస్యాలను నివారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీజీపీఎస్సీ తెలిపింది.ఇందులో భాగంగానే నిరుద్యోగ అభ్యర్థులు అందరూ వారి పర్సనల్, విద్యా, కేటగిరీ వివరాలను మరోసారి ధృవీకరించుకోవాలని పేర్కొంది. అభ్యర్థులు కలిగి ఉన్న అన్ని అర్హతలను అప్‌డేట్ చేయాలని సూచించింది. తాజా కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో సహా అన్ని సంబంధిత సర్టిఫికెట్‌లను మళ్లీ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని వెల్లడించింది. టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ అయిన https://www.tgpsc.gov.ఱలో అందుబాటులో ఉన్న లింక్ ద్వారా ఈ ఓటీఆర్ అప్‌డేట్ చేసుకోవడం కోసం ఫిబ్రవరి 25వ తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది.ప్రతీ నిరుద్యోగ అభ్యర్థికి ఒక ఓటీఆర్ మాత్రమే ఉండాలని పేర్కొంది. కమిషన్, అభ్యర్థి రద్దు చేసే వరకు ఓటీఆర్ నంబర్ చెల్లుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. అభ్యర్థుల అదనపు అర్హతలు, ప్రస్తుత చిరునామా, ఈడబ్ల్యూఎస్ అర్హత, నాన్ క్రీమీ లేయర్, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ మినహా.. మిగతా వివరాలను సవరించడం సాధ్యం కాదని టీజీపీఎస్సీ తేల్చి చెప్పింది.అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ పూర్తి వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని కమిషన్ సూచించింది. గడువులోగా అప్‌డేట్ చేసి, అవసరమైన సర్టిఫికెట్‌లను అప్‌లోడ్ చేసే అభ్యర్థులు మాత్రమే నోటిఫికేషన్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.

# జీవితాన్ని ప్రేమించండి, నిరాశను ద్వేషించండి.. 'అమ్మ రాజీనామా' ఈటల రాజేందర్ ఎమోషనల్ ట్వీట్




హైదరాబాద్:ఇటీవల హైదరాబాద్‌లో ఇద్దరు పిల్లలతో సహా తల్లి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేయగా.. తాజాగా ఆ ఘటనపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన ఎమోషనల్ ట్వీట్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. జీవితాన్ని ప్రేమించండి.. నిరాశను ద్వేషించండి అంటూ ఆయన చేసిన పోస్ట్‌కు నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.హైదరాబాద్ మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. ఇంటర్ చదివే తన పిల్లలతో కలిసి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో వారు ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డారు అనేది ఇంకా తెలియరానప్పటికీ.. ఈ విషాదం మాత్రం ఇప్పటికీ కళ్లముందు మెదులుతూనే ఉంది. అయితే ఈ ఘటనపై స్పందించిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ .. తన ఎక్స్ అకౌంట్‌లో ఒక సుదీర్ఘ భావోద్వేగ పోస్ట్ చేశారు. జీవితంలో ఎలాంటి కష్టం వచ్చినా.. బతుకు మీద ఆశ కోల్పోవద్దంటూ ఆయన చేసిన పోస్ట్.. నెటిజన్ల మనసులను హత్తుకుంటోంది.ఇటీవల చర్లపల్లి-ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ దగ్గర్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన తల్లి.. ఇంటర్ చదువుతున్న తన బిడ్డ, కొడుతో కలిసి ఆత్మహత్య చేసుకో తెలుగు రాష్ట్రాలను తీవ్రంగా కలిచివేసింది. దీంతో వారు ఎందుకు అలా ప్రాణాలు తీసుకున్నారు అనేది సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది.ఈ విషాదంపై సోమవారం ఎక్స్ వేదికగా ఎమోషనల్ ట్వీట్ చేసిన ఈటల రాజేందర్.. 'కన్నతల్లి, కడుపున పుట్టిన బిడ్డల మరణం వర్ణించలేనంత మానసిక వేదనను కలిగించింది. ఈ 'అమ్మ రాజీనామా' సంఘటన సమాజం యొక్క అంతరాత్మను కదిలించాలి, లేదంటే మన సామూహిక జీవన విధానానికే అర్థం లేకుండా పోతుంది. జీవితాన్ని ప్రేమించండి.. నిరాశను ద్వేషించండి! మరణం దేనికీ పరిష్కారం కాదు, అది కేవలం ఒక తీరని శూన్యం మాత్రమే. కష్టాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా, 'ఆత్మనిర్భరత'తో పోరాడదాం. చుట్టూ ఉన్న పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకుందాం. బ్రతుకు విలువ తెలుసుకుందాం..విజయశాంతి రెడ్డి అనే 38 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హైదరాబాద్ బోడుప్పల్‌లో నివసిస్తోంది. ఆమెకు 18 ఏళ్ల కుమార్తె చైతన్య రెడ్డి.. 17 ఏళ్ల కుమారుడు విశాల్ రెడ్డి ఉన్నారు. ఈ క్రమంలోనే శనివారం తెల్లవారుజామున చర్లపల్లి-ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య.. ఈ ముగ్గురూ ఒకరినొకరు గట్టిగా హగ్ చేసుకుని అటు వైపు నుంచి వేగంగా వస్తున్న రైలుకు ఎదురెళ్లి మరీ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇక విజయశాంతి రెడ్డి భర్త సురేందర్ రెడ్డి.. దుబాయిలోని ఒక ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఎదిగిన పిల్లలతో కలిసి విజయశాంతి రెడ్డి ఆత్మహత్య చేసుకోవడం సంచలనం సృష్టిస్తోంది. ఈ సామూహిక ఆత్మహత్యల వెనుక కారణాలు ఏంటి అనేది ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు.

# రైతు భరోసా నిధులు జమ, ప్రభుత్వం తాజా నిర్ణయం..!




హైదరాబాద్: తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధాన పార్టీలకు మున్సిపల్ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. సీఎం రేవంత్ జిల్లాల పర్యటనలకు సిద్దం అవుతున్నారు. అటు బీఆర్ఎస్, బీజేపీ సైతం ఈ ఎన్నికల్లో బలం చాటేందుకు సిద్దమైంది. కాగా, ఇదే సమయం లో రైతు భరోసా నిధుల విడుదల ఆలస్యం అవుతోంది. రైతులు నిరీక్షిస్తున్నారు. కాగా.. తాజాగా రైతు భరోసా నిధుల విడుదల పైన ప్రభుత్వం నుంచి కీలక సమాచారం అందుతోంది.రైతులు వేచి చూస్తున్న రైతు భరోసా నిధుల విడుదల పైన స్పష్టత వచ్చింది. సంక్రాంతి సమయంలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తొలుత భావించారు. అయితే, అమలు కాలేదు. ఇదే సమయంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయింది. ఈ నెల 11న పోలింగ్ జరగనుంది. ప్రభుత్వం ఇప్పుడు రైతు భరోసా నిధులు విడుదల పైన తుది కసరత్తు చేస్తున్నారు.రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ముహూర్తం దాదాపు ఫిక్స్ చేసారు. విడతల వారీగా నిధుల చెల్లింపు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. కాగా, తాజా కసరత్తు వేళ రైతు భరోసా అమలు.. అర్హత పైనా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పథకం అందుకుంటున్న లబ్దిదారుల్లో తాజా అర్హతల మేర కోత విధించారు. ఈ నెల మూడో వారం నుంచి రైతుల ఖాతాల్లో నిధులను జమ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.పంట సాగు చేస్తున్న భూములకు మాత్రమే ఈ పథకం వర్తింపచేయాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. అందులో భాగంగా శాటిలైట్ సర్వే ఆధారంగా పంట భూములను గుర్తిస్తోంది. దీనికి సంబంధించిన తుది నివేదిక ప్రభుత్వానికి అందాల్సి ఉంది. దీంతో.. రైతు భరోసా నిధులు సంక్రాంతికి విడుదల చేసే అవకాశాలు లేవని తెలుస్తోంది. దీనికి సంబంధించి తాజాగా రాష్ట్ర రైతు కమిషన్ సైతం వ్యవసాయ శాఖ అధికారులతో చర్చలు చేసింది.జనవరి నెలాఖరులోనే విడుదల దిశగా కసరత్తు జరిగింది. అయితే, మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ కారణంగా నిర్ణయం వాయిదా పడినట్లు చెబుతున్నారు. ఈ నెల 11న పోలింగ్ పూర్తి కానుంది. దీంతో.. ఈ నెల మూడో వారంలో తాజాగా ఖరారు చేసిన అర్హుల ఖాతాల్లో భరోసా నిధులు జమ చేయనున్నారు. పంట భూములకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు..



హైదరాబాద్:తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై మరో కీలక అప్డేట్ ఇచ్చింది రాష్ట్ర ఎన్నికల సంఘం. మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నికను చేతులెత్తే పద్ధతిలో నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 11న ఎన్నికలు జరగనుండగా.. 13న కౌటింగ్, 16న మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నికను నిర్వహించనున్నారు.తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ కూడా పూర్తయింది. ఈనెల 11న ఎన్నికలు జగరనుండగా.. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు, ఫిబ్రవరి 16న రాష్ట్రంలోని7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికలను పరోక్ష పద్ధతిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం ఎన్నికైన వార్డు సభ్యులు, ఎక్స్‌అఫిషియో సభ్యులతో కలిసి 50 శాతం హాజరైతేనే ఈ ఎన్నిక నిర్వహించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఎన్నికను చేతులెత్తే పద్ధతిని అనుసరించాలని సూచించింది. ఎన్నికలకు ముందు రోజు పార్టీలు విప్‌లను జారీ చేస్తూ ఆ లేఖను ఎన్నికల అధికారులకు అందజేయాలని సూచించింది.ఫిబ్రవరి 16 తేదీ ఉదయం 11 గంటలకు కార్పొరేటర్లు, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం ఉంటుందని ఎస్ఈసీ వెల్లడించింది. సమావేశం ప్రారంభమైన గంటలోపు మొత్తం సంఖ్యలో సగం మంది సభ్యులు హాజరు కావాల్సి ఉంటుందని చెప్పారు. ఉదాహరణకు 40 మంది వార్డు సభ్యులు, ఒక ఎక్స్ అఫీషియో సభ్యుడు ఉంటే మొత్తం 41 అవుతారని... ఎన్నికకు 21 మంది హాజరుకావాల్సి ఉంటుందని చెప్పారు. పార్టీలు జారీ చేసిన విప్‌లను అధికారులు ఎన్నికలు జరిగే హాల్‌లో చదివి వినిపిస్తారున్నారు. మేయర్, డిప్యూటీ మేయర్, ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలు బహిరంగంగా వార్డు సభ్యులు చేతులెత్తడం ద్వారా నిర్వహిస్తారని అన్నారు. పార్టీ విప్‌ను ధిక్కరించే ఏ సభ్యుడైనా అనర్హత వేటుకు గురవుతారని తెలిపారు. ఫిబ్రవరి 16న ఎన్నికకు సరిపడా కోరం లేకపోయినా లేదా ఎన్నికలు విఫలమైనా తిరిగి 17న ఎన్నికలు నిర్వహిస్తారన్నారు. ఆ రోజు కూడా ఎన్నిక జరగని పక్షంలో రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిస్తే మరో తేదీని ఖరారు చేస్తుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.ఇక మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా అన్ని జిల్లాల్లో ఎక్స్‌అఫిషియో సభ్యుల పూర్తి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ఆదేశించింది. ఈ నెల 16న మేయర్లు, ఉప మేయర్లు, పురపాలక సంఘాల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల పరోక్ష ఎన్నికలు జరగనుండగా.. వాటిలో ఎక్స్‌అఫిషియో సభ్యులకు ఓటుహక్కు ఉంటుందని ఎస్ఈసీ తెలిపింది. ఇప్పటికే నమోదు చేసుకున్న వారి వివరాలు ఈ నెల 4వ తేదీలోగా తమకు పంపాలని జిల్లా కలెక్టర్లను సూచించింది. కొత్తగా నమోదు చేసుకునే వారికి ఈ నెల 11 నుంచి 14 వరకు అవకాశం ఇవ్వాలని అధికారులను ఎస్ఈసీ రాణికుముదిని ఆదేశించారు.

# WAVES 2025: Redefining global media diplomacy

WAVES weaves together storytelling, technology and international cooperation to reshape the global media and entertainment. This summit marks a decisive leap into a future where India leads with innovation, cultural capital and strategic foresightCome May 1st, India has truly arrived with the WAVES Entertainment Summit being held in Mumbai from 1st to 4th of May 2025. The summit echoes the vision envisaged in 2019 by PM Modi in his speech at the inauguration of the National Museum of Indian Cinema; highlighting Indian cinema as a powerful medium of global outreach and soft power, calling it a “silent force” that shapes global perceptions and connects cultures. He emphasised cinema’s potential to promote film tourism, inviting international filmmakers to explore India’s diverse landscapes. The design of WAVES is an unusual convergence of like-mindedness of M&E stakeholders; individuals or institutions that think alike in carving out a landscape that will be suited for the global fraternity responsible for creating content and its consumption. WAVES 2025 brings a bold new phase of soft power diplomacy, focusing on transformative and technology-driven partnerships. Innovation in this segment is bound to create a new buzz for foreign policy tie-ups, carried forward on the wings of emerging tools such as Artificial Intelligence (AI), Virtual Reality (VR), and immersive content ecosystems. The diverse participation at WAVES will open unprecedented avenues for multilateral cooperation and dialogue across critical areas of knowledge sharing, media engagement, storytelling ecosystems, and digital co-productions. It provides India with an unparalleled opportunity to assert global leadership in the creative domain; by fusing its creativity quotient, strategic foresight, and cultural capital into a soft power matrix that fosters goodwill and purposeful international collaboration.At the heart of WAVES 2025 lies its evocative tagline: “Connecting Creators, Connecting Countries”, a bold declaration of India’s intent to reposition itself as a global M&E powerhouse. As a summit that seeks to reimagine communication diplomacy, one of its most awaited outcomes is the WAVES Declaration, a visionary charter that could reshape the media discourse globally.Rarely has a platform attempted to knit together creativity, business, leadership, and soft power into a cohesive global identity. But WAVES seeks to do just that, with a Global Media Dialogue, a declaration of shared values, and a structured roadmap for the M&E industry that reflects the ethos of a borderless, tech-enabled, creatively interconnected world. The declaration will place communication-clear, coherent, and collaborative-at the centre of a new global information order, founded on equity, access, equality, and participation.WAVES has quietly but effectively given a new meaning to soft power diplomacy wherein all constituents that create charisma associated with knowledge sharing and storytelling play a critical role in bilateral or multilateral cooperation. It would be appropriate to mention that diplomacy will adorn new wings of change based on creativity, innovation and the spirit of collaboration. WAVES will truly be the “Mahakumbh” of ideas, opportunities, experiences and knowledge sharing.The philosophical underpinning of WAVES 2025 can be distilled into the 7 Cs of Communication: Clarity, Conciseness, Concreteness, Correctness, Coherence, Completeness, and Courtesy. These seven pillars not only ensure effective storytelling but serve as diplomatic principles guiding cross-border media collaboration. They offer a timeless framework as we enter an era where communication is the new currency of power, diplomacy, and development.With narratives shaping geopolitics, trade, and international perception, there is a pressing need for a Global Media Charter, a binding commitment from nations to protect freedom of creative expression, foster diverse storytelling, and ensure ethical media practices. WAVES 2025 can be the birthplace of this transformative shift. In a world increasingly governed by digital influence and algorithmic reach, a unified declaration will help navigate the ethical dilemmas of deepfakes, information disorder, and cultural homogenisation. It’s not just about content anymore; it’s about cultural continuity, technological responsibility, and global unity through creative collabor ation.WAVES isn’t just about short-term buzz, it’s about building something lasting. It understands that media and entertainment (M&E) isn’t a quick fix but a long-term strategic play.

# Reclaiming our humanity: A call to connection in a fragmented world

Amid global turmoil, Danish explorer Thor Pedersen’s journey to every country without flying stands as quiet proof that kindness and shared humanity endure — even in the unlikeliest places. It’s a story of contrast, conviction, and hopeSeptuagenarian Dr Iain McGilchrist, a world-renowned philosopher, psychiatrist and neuroscientist, recently addressed a symposium titled The Future of Humanity, where he delved into some of the most pressing questions at the heart of our existence-the existence of what is good, beautiful, and true. Reflecting on his lifetime, he observed that these fundamental transcendental values have been increasingly sidelined, decried, debased, and even destroyed. “It is not just that we are distracted from the truth,” he noted, “but we demand protection from it, lest it hurt us-in case life itself hurts us.”This observation resonates deeply in a world increasingly perceived as unkind, unfeeling, and unconcerned, where the very essence of humanity-compassion, love, and concern-seems to be vanishing at an alarming rate.In our hyper-competitive socio-political environment, every sphere of life-familial, social, professional, and spiritual-is under strain. Systems meant to support them are collapsing. Yet amid this bleakness, glimmers of hope remain. One such beacon is a traveller’s journey-marked by twists, encounters, and insights, offering a powerful affirmation of the human spirit.Take the journey of Thor Pedersen, a Danish explorer. Thor is the only person in history to travel to every country in the world without flying. Between 2013 and 2023, he visited over 200 nations-India being his 168th-using only ships, trains, buses, and other ground or sea-based transport. His journey was more than a feat of endurance; it became a profound exploration of humanity, transcending borders, cultures, and beliefs.At the heart of his experience lay a simple truth: “People are just people.” Wherever he went, he met ordinary people living ordinary lives-finding joy in food, music, and sports, and valuing safety and stability over political and religious divides. Across



every border he crossed, he was met with kindness and generosity. Strangers offered him meals, shelter, contacts, translations, or simply a smile when he needed it most-true to the spirit of our shared humanity.His realisation deepened when he observed: “If we reduce people to numbers and statistics, we create distance and lose empathy. Divide and conquer is an age-old strategy, and it works well-but at what cost? We can keep dividing the world until, eventually, we all sit alone.”However, the Danish globetrotter’s voyage was not without challenges. He encountered a few unpleasant incidents and individuals along the way, threatened by drunk, armed, and hostile men, battling cerebral malaria, and being held at gunpoint. While all this, however, did not dishearten him, we are reminded of Gandhiji’s profound words: “You must not lose faith in humanity. Humanity is like an ocean; if a few drops of the ocean are dirty, the ocean does not become dirty.”

Thor’s journey, devoid of privilege and elitism-underscores vital truths:

a) Even if gentleness and kindness seem to be in decline, they continue to thrive quietly at the grassroots.

b)Though humanity struggles to find its rightful place in a world consumed by the relentless pursuit of power, pleasure, and profit, it is not lost - only marginalised.

c) As we glamorise wealth, we risk losing the very qualities that define us as human-compassion, care, and cooperation.History bears witness to countless individuals who, in moments of crisis, be it accidents, tragedies, or desperate need - step forward uninvited, saving lives and rekindling faith in humanity. Though often overlooked, their actions quietly pull humanity back from the brink.That said, the world remains enmeshed in grave, interconnected crises-war, inequality, poverty, climate change-all demanding collective will. Sadly, world leaders, despite their promises, continue to ignore the catastrophic plight of millions. As they routinely gather to design an ostensibly better future, they remain either unable or unwilling to respond-revealing not just a failure of meaningful action, but a failure of intent.

Grim Realities

For long, we have viewed the world as manipulable and controllable-ripe to be bent to our will. Therefore, few doubt that many crises plaguing our world are not mere accidents of fate or unavoidable circumstances; they are often the deliberate outcomes of power-driven agendas. Fueled by greed, ruthless self-interest, and an insatiable thirst for domination, these forces ignite brutal conflict, widespread deprivation, environmental devastation, racism, and religious extremism-creating a reality steeped in suffering and division.Poverty, an affront to human dignity, heightens vulnerability to abuse. Tied to climate change, it’s set to intensify-new research led by Dr Timothy Neal (University of New South Wales) warns the average person could be 40% poorer if global temperatures rise by 4°C.Shockingly, those who hold power-whether in struggling countries, developing economies, or even the most developed nations-have often abandoned humanity as the foundation of governance. Opportunistic toxic politics and hybrid forms of authoritarianism continue to destroy the sacred ground of human dignity, pushing aside the cardinal principle that must guide all leadership: People Over Everything.Even the COVID-19 crisis-exposing vulnerabilities and inequities-failed to instil lasting solidarity. Human dignity remains dispensable.What of more grim realities? According to the Geneva Academy, more than 45 armed conflicts are currently raging across the Middle East and North Africa. Africa follows closely, with over 35 non-international armed conflicts (NIACs). Asia remains a battleground for 19 such conflicts, while Europe contends with seven.Bleak as it may seem, this is a call to action-one urging us to deepen our commitment to humanistic values, where every life is worthwhile, wanted, and welcomed.While it may be simplistic to expect everything to align perfectly with the humanistic way, it is crucial to recognise the deeper causes of suffering, distress, and anguish within the fabric of human society-locally, nationally, and globally. In an age of deep disillusionment, we must remember: the world is not merely a map of borders, but a shared home.As Professor Harvey Whitehouse of Oxford reminds us: “Remembering that we are all related and experience many of the same challenges could be the key to solving global problems-from intergroup conflicts to poverty and the climate crisis.”What kind of world do we want to live in? If we fail to address this, we risk sliding into a soulless existence-a world full of people, yet empty of humanity. We may exist, but we will not truly live. The degradation of humanity is not inevitable. Though messiness and imperfection are part of what makes us human, it is in our ability to reclaim substantive conversation and enrich our relationships, based on humanistic virtues. Our hearts and minds-feeling, willing, knowing, sensing-must not grow numb to the suffering that surrounds us. We must not be swayed by eloquent words, empty rhetoric, or the shallow display of symbolism. Only through real, tangible action can we reclaim what is slipping away-the very essence of our shared humanity.The imperative of our times: Reawakening our humanity — Embracing what matters most-People, planet, and our shared future.

# India needs a smarter approach to crowd management

In India, large gatherings are not rare disruptions. They are the norm. Cricket victories, political rallies, religious festivals, celebrity appearances, airport inaugurations — each can summon thousands, sometimes hundreds of thousands, into open public spaces, often with little formal planning. These crowds reflect India's energy and scale.But they also present a persistent challenge: how to manage such gatherings safely, predictably, and without incident. Recent tragedies have highlighted the cost of poor crowd management. But the solution lies not in stricter enforcement or post-incident inquiry. It lies in something India's governance structures too often overlook: systemic planning. Crowds in India are changing. They no longer assemble only for annual religious rituals or pre-scheduled political events. Instead, many now form spontaneously — mobilised in minutes via social media, often in semi-urban spaces not designed to handle them.They are less hierarchical, more mobile, and more complex to anticipate. Policing such crowds with traditional methods — barricades, loudhailers, baton units — is both inefficient and increasingly inadequate. Frontline officers are experienced but often under-resourced. What is needed is not better policing, but better governance. India would benefit from codifying its approach to mass gatherings into a National Framework for Crowd Management. This would not be a one-size-fits-all mandate but a flexible, tiered system of planning protocols — classified by crowd size, event type, and infrastructure profile. Such a framework could formalise practices that are currently ad hoc. Risk assessments, exit planning, inter-agency co-ordination, and deployment checklists should be standard procedures, not left to individual discretion. Crowd safety should be integrated into disaster management plans and urban planning policies, rather than remaining solely the responsibility of district police officers. At the district level, the introduction of Joint Operations Centres (JOCs) — multi-agency units that co-ordinate planning and response during significant events — could vastly improve efficiency. Police, health services, fire departments, transportation authorities, and municipal bodies should work from a shared playbook with clear lines of authority and command. Technology can also do more of the heavy lifting. Many Indian cities are now equipped with CCTV networks and drone units.These assets, combined with crowd-modelling software and AI-based density tracking, can provide real-time alerts and enable pre-emptive responses. In high-risk events, AI heatmaps can help guide crowd dispersal, monitor entry flows, and identify potential pressure points before they escalate into dangerous situations. However, few police units have access to this technology in a usable, integrated form.The Ministry of Home Affairs could bridge this gap by funding state-level pilot projects through the Modernisation of Police Forces scheme. Partnerships with Indian research institutions and private tech firms could yield homegrown solutions suited to India's unique conditions. Physical infrastructure often determines whether a crowd flows or clogs. India's urban spaces frequently lack adequate signage, multiple exits, or directional guidance for mass movement. Cities should be encouraged, through innovative city programmes or urban development grants, to incorporate crowd-conscious design into their routine infrastructure upgrades. For recurring high-density events, such as pilgrimages or local festivals, temporary modular infrastructure (barricades, elevated walkways, digital signage, and mobile medical units) can be deployed.No system of control is complete without public co-operation. In moments of panic, communication — fast, accurate, and trusted — is critical. Police forces should develop public messaging strategies tailored to event type and local language, using both digital platforms and community networks. In areas with recurring gatherings, citizen engagement, through resident welfare associations, local leaders, and panchayats, can enhance both awareness and compliance. India's police forces learn constantly, but often in isolation. A national repository of After-Action Reports — brief, structured analyses of crowd events — could be maintained by the Bureau of Police Research and Development. Accountability, too, must evolve.

# Indian Rail Reaches Kashmir Heights: A Marvel of Indian Engineering


On a clear June day, draped in marigold flowers and national pride, the Vande Bharat Express began its maiden journey from Shri Mata Vaishno Devi Katra to Srinagar. Flagged off by Prime Minister Narendra Modi, the moment marked more than the launch of a high-speed train. It was the culmination of a century-old dream — one forged in steel, vision, and unyielding resolve. The rail unification of Kashmir with the rest of India is that resolve. It is evident on the happy faces of the people travelling on the train. Train to Kashmir with an ultra-modern travel experience runs on the solid foundation of our engineers. Cutting short the travel time, high-speed Vande Bharat trains are running twice a day, six times a week from both sides. They are not only bringing much-needed push for the local economic development in the valley but are also proving to be a boon for the tourists from across the country. The picturesque journey with ultra-modern comforts in such a short time of three hours vis-à-vis road journey of six to seven hours has truly unified hilly Kashmir with the rest of India in all weathers for us. For decades, Kashmir's story has been told through the lens of conflict and remoteness. It's heartening to see it being rewritten in the language of infrastructure — bridges, tunnels, and rail lines threading their way through the mountains. Coming on the eve of 11 years of Prime Minister Shri Narendra Modi's governance at the centre, the special trains and the connecting link are all set to change the destiny of locals in Kashmir.In its 172-year history of service to the nation, Indian Railways has proudly crossed many important milestones. Generations of dedicated railway men and women have toiled to make connectivity and carriage a daily reality. But to paraphrase a line from an iconic Indian advertisement: Indian Railways doesn't just build tracks-it also knits the fabric of national unity!

**From Isolation to Integration**

Historically, Kashmir's isolation was more than metaphorical — it was geographic and punishingly real. Tucked high in the Himalayas and routinely cut off by snow for days, the region remained distant not just in reach but even in experience. Roads were often treacherous, air travel limited, and full rail connectivity a mirage long promised.A British-era proposal for a Kashmir rail link remained on the drawing board for decades, hindered by complex geopolitical challenges. After countless rounds of deliberations, feasibility studies, technical evaluations, and consultations with both domestic and international experts, the Udhampur-Srinagar-Baramulla Rail Link (USBRL) was officially sanctioned in 1994. While the northern and southern sections progressed steadily and were effectively completed within a decade, the central stretch — from Katra to Banihal — posed an engineering and security challenge of Himalayan proportions. For years, the rail line lingered as two disconnected segments — like outstretched hands reaching across a chasm of mountains. But that chasm symbolised more than just physical terrain. The final push to complete the USBRL project came when the Government declared it a national priority. With firm resolve and cutting-edge technology working in tandem, the project finally saw light at the end of the tunnel — quite literally. As Railway Minister Ashwini Vaishnaw aptly remarked, this was far more than a transportation initiative; it was a nation-building effort.

**Where Steel Defies the Sky**

The USBRL project may well be the



most ambitious rail initiative since Independence. The 272-km stretch between Udhampur and Baramulla snakes through 40 tunnels and over 900 bridges. And at the centre of it all is the record-breaking Chenab Bridge — the tallest railway bridge in the world, standing 359 metres above the riverbed. This marvel of engineering is capable of withstanding wind speeds up to 260 kmph and tremors of seismic zone V. Beside it stands the Anji Khad Bridge, India's first cable-stayed railway bridge, stretching asymmetrically across a valley, anchored by a single pylon and supported by 96 cables.Tunnels, including the 11-kilometre-long T-80 (Banihal-Qazigund) tunnel through the Pir Panjal range, have been carved through fragile rock with a mix of dynamite and human grit. Physical surveys were done on horseback, while drones and satellite imaging provided aerial support. Workers laboured through harsh winters, sudden landslides, and the looming threat of Pak-sponsored terrorist attacks.Today, more than 190 km of tunnels and thousands of tonnes of steel later, the line stands complete — a feat that combines precision engineering with a certain audacity of vision, linking the Valley to the rest of the nation in a way that is profoundly symbolic.

**A Train Called Hope**


In many ways, the Vande Bharat Express is not just a train — it is a metaphor. It glides quietly through meadows and valleys, bridging distances both physical and psychological, proclaiming that Kashmir is no longer distant!It has reduced travel time between Srinagar and Katra to just over three hours, down from nearly six. What was once a treacherous road journey through landslide-prone hairpin bends and unpredictable weather, is now a smooth ride through tunnels and bridges that defy belief. It connects not only cities, but lives. Children in far-off villages are now talking about universities in Jammu and Delhi. Local artisans, apple growers, and carpet weavers now see their goods reaching markets beyond the valley — fresher, faster, further. "Where there were once checkpoints and delays," said a young shopkeeper in Srinagar, "there is now the sound of a train. It feels like we're no longer waiting for the rest of the country to arrive — we are moving with it."

**A New Journey, Still Unfolding**

This is not to suggest that one train will solve Kashmir's complex problems. Infrastructure cannot erase history or immediately heal wounds —security concerns will need addressing yet. But it can open doors — both literal and symbolic. And it can lay the groundwork for integration that is economic, social, and, ultimately, emotional.What began as a dream on drawing boards in colonial offices has become a reality on steel rails blending with Himalayan rock. The rail line to Kashmir is the story of a country that refused to be daunted by terrain, terror, or time. From mountain shadows to sunlit stations, a new journey has begun!

రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665







## పాక్‌కు ప్రమాద ఘంటికలు! ఐసీసీ శిక్షలు ఎంతవరకు వెళ్లొచ్చు?



టీ20 ప్రపంచకప్ ముందు పాకిస్థాన్ ప్రభుత్వం, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న మొండి నిర్ణయం ఇప్పుడు ఆ దేశ క్రికెట్ భవిష్యత్తునే ప్రమాదంలో పడేసేలా కనిపిస్తోంది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలని పాక్ నిర్ణయించుకోవడంపై ఐసీసీ తీవ్ర ఆగ్రహంతో ఉంది. ప్రపంచకప్‌లో భాగంగా ఫిబ్రవరి 15న కొలంబోలో జరగాల్సిన భారత్-పాక్ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నిర్ణయం పాక్ క్రికెట్‌ను చావుదెబ్బ తీసేలా ఉంది. ఐసీసీ నిబంధనల ప్రకారం పాకిస్థాన్ కొన్ని శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.భారత్-పాక్ మ్యాచ్ కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్దీ వ్యూయర్‌షిప్ ఉంటుంది. ఈ మ్యాచ్ రద్దయితే బ్రాడ్‌కాస్టర్ (జియో-స్టార్)కు కలిగే భారీ నష్టాన్ని పీసీబీనే భరించాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఐసీసీ నుంచి పాకిస్థాన్‌కు అందాల్సిన వార్షిక ఆదాయ వాటాను కూడా పూర్తిగా నిలిపివేసే అవకాశం ఉంది.ఐసీసీ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను, ఇతర సభ్య దేశాలు పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడకుండా ఐసీసీ ఆంక్షలు విధించవచ్చు. దీనివల్ల పాక్ జట్టు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమయ్యే ప్రమాదం ఉంది.పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆడే విదేశీ ఆటగాళ్లకు వారి దేశాల క్రికెట్ బోర్డుల నుంచి ఎన్‌ఓసీలు రాకుండా ఐసీసీ ఒత్తిడి తీసుకురావచ్చు. కేవలం రిటైర్ అయిన ప్లేయర్లు తప్ప.. ప్రస్తుత అంతర్జాతీయ స్టార్లెవరూ పీఎస్ఎల్‌లో ఆడకుండా నిషేధం విధించే అవకాశం ఉంది.ఐసీసీ టోర్నీల్లో రాజకీయ జోక్యం చేసుకున్నందుకు గాను, ఆసియా క్రికెట్ కౌన్సిల్ ద్వారా నిర్వహించే ఆసియా కప్ నుంచి కూడా పాకిస్థాన్‌ను తప్పించే అవకాశం ఉంది.పాకిస్థాన్ గనుక తన పద్ధతి మార్చుకోకపోతే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఆ జట్టు పాయింట్లను రద్దు చేయడం లేదా జట్టును టోర్నీ నుంచి తొలగించే కఠిన నిర్ణయాలను ఐసీసీ పరిశీలిస్తోంది. పాక్ ప్రభుత్వ నిర్ణయంపై ఆ దేశ మాజీ క్రికెటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రికెట్‌ను రాజకీయాలతో ముడిపెట్టి దేశ ప్రతిష్టను, ఆటగాళ్ల భవిష్యత్తును నాశనం చేయవద్దని వారు పీసీబీని హెచ్చరిస్తున్నారు.పాకిస్థాన్ మ్యాచ్‌కు రాకపోతే భారత జట్టుకు ఎటువంటి నష్టం ఉండదు. ఐసీసీ ప్రోటోకాల్ ప్రకారం భారత్‌కు వాకోవర్ లభిస్తుంది. నేరుగా 2 పాయింట్లు పట్టికలో చేరతాయి. భారత జట్టు షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 15న కొలంబో చేరుకుని మైదానంలో సిద్ధంగా ఉంటుంది.

## ముందు దుమ్మురేపిన తిలక్ వర్మ!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ముందు టీమిండియా బ్యాటర్ తిలక్ వర్మ దుమ్మురేపాడు. వృషణాల శస్త్ర చికిత్సతో భారత జట్టుకు దూరమైన తిలక్ వర్మ.. పూర్తిగా కోలుకొని భారత్-ఏ తరఫున సత్తా చాటాడు. అమెరికా ప్రపంచకప్ జట్టుతో సోమవారం డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగిన వాపమ్ మ్యాచ్‌లో ఆయుష్ బదోని సారథ్యంలోని భారత్-ఏ జట్టు 38 పరుగుల తేడాతో గెలుపొందింది.ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో బరిలోకి దిగిన తిలక్ వర్మ 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38 పరుగులు చేశాడు. 158.33 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. భారీ షాట్ ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ ముందు తిలక్ వర్మ పూర్తి ఫిట్‌నెస్ సాధించి ఫామ్ కనబర్చడంపై టీమిండియా ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది. నారాయణ్ జగదీషన్(55 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లతో 104) సెంచరీతో చెలరేగగా.. కెప్టెన్ ఆయుష్ బదోని(26 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 60 నాటౌట్) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు.అమెరికా బౌలర్లలో అలీ ఖాన్, జస్‌దీప్ సింగ్, శుభమ్ రంజనే తలో వికెట్ తీసారు. అనంతరం అమెరికా 19.4 ఓవర్లలో 200 పరుగులకు ఆలౌటైంది. సంజయ్ కృష్ణమూర్తి(18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 41), ఆండ్రీస్ గౌస్(31 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 44) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రవి బిష్ణోయ్(3/37) మూడు వికెట్లతో సత్తా చాటగా.. నమన్ ధీర్(2/6), ఖలీల్ అహ్మద్(2/25) రెండేసి వికెట్లు తీసారు .బుధవారం రాత్రి 7.30 గంటలకు ముంబైలోని డివైపాటిల్ స్టేడియంలో భారత ప్రపంచకప్ జట్టు.. సౌతాఫ్రికా వరల్డ్ కప్ టీమ్‌తో వామప్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ తరఫున కూడా తిలక్ వర్మ బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. తిలక్ వర్మ రాకతో భారత తుది జట్టులో సంజూ శాంసన్ అవకాశం కోల్పోనున్నాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో ఇషాన్ కిషన్ సత్తా చాటడంతో సంజూ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# రాశీ ఖన్నా: కొంచెం రాజరికం.. కొంచెం నిశ్శబ్దం



ప్రస్తుతం ఉత్తరాది దక్షిణాది సినిమాలను బ్యాలెన్స్ చేస్తూ, తెలివిగా ఆటాడుతోంది అందాల రాశీ ఖన్నా. ఈ దిల్లీ బ్యూటీ ఓవైపు ముంబైని మ్యానేజ్ చేస్తూనే, హైదరాబాద్ ని తన సొంత ఇల్లుగా మార్చుకుంది. మరోవైపు చెన్నై పరిశ్రమలోను రాశీ పేరు మార్మోగుతోంది. ఏక కాలంలో తెలుగు, తమిళం, హిందీ చిత్రాలలో నటిస్తున్న ఈ బ్యూటీ కెరీర్ పరంగా వెనుదిరిగి చూసుకోనంత బిజీగా ఉంది. ఇప్పటికిప్పుడు అరడజను ప్రాజెక్టులతో రాశీ బిజీ బిజీగా ఉంది. ఇటీవల అనీష్ బజ్మీ లాంటి టాప్ డైరెక్టర్ సినిమాకి సంతకం చేసిందని కథనాలొచ్చాయిరాశీ ఖన్నా నటిస్తున్న వరుస చిత్రాల వివరాల్లోకి వెళితే.. మొదటిసారి పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన ఈ బ్యూటీ అవకాశం అందుకుంది. పవర్‌స్టార్ సరసన హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న -ఉస్తాద్ భగత్ సింగ్- చిత్రంలో శ్లోక అనే ఔత్సాహిక ఫోటోగ్రాఫర్ గా కనిపించనుంది. ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. షూటింగ్ దాదాపు పూర్తయింది. ఇది ఏప్రిల్ 2026లో విడుదలయ్యే అవకాశం ఉంది. మరోవైపు -తలాఖోన్ మే ఏక్- అనే చిత్రంలో నటిస్తోంది. విక్రాంత్ మాస్సేతో రాశీకి ఇది రెండో చిత్రం. ఇది ఒక గ్రిప్పింగ్ డ్రామాగా రూపొందుతోంది. ఆర్. మాధవన్, సోహా అలీ ఖాన్‌లతో కలిసి రాశీ నటిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ -బ్రిడ్జ్- యూకే నేపథ్యంలో రక్తి కట్టించనుంది. ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. అక్షయ్ కుమార్, విద్యాబాలన్‌లతో కలిసి అనీస్ బజ్మీ రూపొందించనున్న కామెడీ ఎంటర్‌టైనర్‌లోను రాశీ నటించనుంది. షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. రాజ్ అండ్ డీకే -ఫర్జీ 2- వెబ్ సిరీస్ లోను రాశీ నటించనుంది. మొదటి భాగంలో నటించిన షాహిద్ కపూర్, విజయ్ సేతుపతి తదితరులు ఇందులో నటిస్తున్నారు. అలాగే -రౌడీ అండ్ కో- అనే తమిళ చిత్రంలోను రాశీ నటించనుంది.కెరీర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా ఉన్న రాశీ తన అభిమానుల కోసం సోషల్ మీడియాల్లో నిరంతరం టచ్ లో ఉంది. రాశీ ఖన్నా ఫ్యాషన్ ప్రపంచంలోను రాణిగా మెరిసిపోతోంది. కేవలం నటనతోనే కాదు తన అద్భుతమైన స్టైల్ కంటెంట్‌తోను మతులు చెడగొడుతోంది. ఫ్యాషన్ ఐకాన్‌గా సాటి యువనాయికలకు గట్టి పోటీనిస్తోంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# ఉస్తాద్.. ఇంకెప్పుడు క్లారిటీ వచ్చేది..?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ షూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీగా ఉన్నా.. విడుదల తేదీ మాత్రం ఇంకా ఫిక్స్ కాకపోవడం హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా బాబాయ్ కోసం అబ్బాయి వెయిటింగ్ అన్నట్టుగా సినిమా పరిస్థితి మారిందన్న చర్చ ఇండస్ట్రీలో వినిపిస్తోంది.ముందుగా సినిమాను సమ్మర్ లో విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. ఆ మేరకు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా పూర్తి చేస్తున్నారు. రీసెంట్ గా దర్శకుడు హరీష్ శంకర్, నిర్మాతలు డబ్బింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. త్వరలోనే పవన్ కళ్యాణ్ కూడా తన డబ్బింగ్ పార్ట్ ను పూర్తి చేయనున్నారని సమాచారం. ఆర్ఆర్, ఫైనల్ మిక్సింగ్ పూర్తయితే సినిమా పూర్తిగా రిలీజ్ కు సిద్ధమవుతుంది.టెక్నికల్ గా అన్నీ రెడీ అయినప్పటికీ అసలు అడ్డంకి రిలీజ్ డేట్ దగ్గరే. మార్చి నెలలో వరుసగా పాన్ ఇండియా సినిమాలు థియేటర్లకు క్యూ కడుతుండటంతో మేకర్స్ తర్జనభర్జనలు పడుతున్నారు. ధురంధర్ 2, టాక్సిక్, ప్యారడైజ్, పెద్ది వంటి భారీ చిత్రాలు ఇప్పటికే తమ తేదీలను లాక్ చేసుకున్నాయి. అంతటి పోటీలో ఉస్తాద్ భగత్ సింగ్ ను తీసుకురావడం రిస్క్ గా భావిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పెద్ది సినిమా రిలీజ్ డేట్ ఇంకా ఫైనల్ కాలేదు. మార్చి 27న రావాల్సిన ఆ చిత్రం వాయిదా పడే అవకాశాలు ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. దీంతో పెద్ది టీమ్ కొత్త తేదీ ప్రకటించే వరకు ఉస్తాద్ టీమ్ వేచి చూస్తోందని సమాచారం. అంటే బాబాయ్ పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్ కోసం అబ్బాయి రామ్ చరణ్ సినిమా డేట్ క్లారిటీ కోసం వెయిట్ చేస్తున్నట్టు పరిస్థితి కనిపిస్తోంది.పెద్ది వాయిదా పడితే అదే తేదీని ఉస్తాద్ భగత్ సింగ్ లాక్ చేసే ఛాన్స్ ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అందుకే అధికారిక ప్రకటన ఆలస్యమవుతోందని అంటున్నారు. అవుట్ పుట్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా క్వాలిటీపై దృష్టి పెట్టిన మేకర్స్ సరైన రిలీజ్ విండో కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తంగా సినిమా సిద్ధంగా ఉన్నా.. సరైన సమయం కోసం ఎదురుచూపులు మాత్రం కొనసాగుతున్నాయి.పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రం రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ కోసం ఆత్రుతగా చూస్తున్నారు. బాబాయ్ ఎప్పుడు థియేటర్లలోకి వస్తారోనన్న ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. కానీ అయితే రిలీజ్ డేట్ త్వరగా ఫిక్స్ చేసి ప్రమోషన్స్ ను జోరుగా నిర్వహించాల్సి ఉంది. లేకుంటే ఆ ఎఫెక్ట్ సినిమాపై పడుతుంది. అందుకే మేకర్స్ రిలీజ్ డేట్ ఎప్పుడు ఫిక్స్ చేస్తారో.. ఎప్పుడు క్లారిటీ ఇస్తారో.. ప్రమోషన్స్ లో స్పీడ్ ఎప్పుడు పెంచుతారో చూడాల్సి ఉంది.

# ఎన్టీఆర్ క్రేజీ కాంబో.. వెయిటింగ్ లిస్ట్ ఇంకా పెరిగిందా?



సౌత్ ఇండియన్ సినిమాలో ఇప్పుడు మల్టీస్టారర్ ట్రెండ్ నడుస్తోంది. ఒకప్పుడు ఒక్క స్టార్ హీరో ఉంటేనే థియేటర్లు దద్దరిల్లేవి, కానీ ఇప్పుడు ఇద్దరు ముగ్గురు దిగ్గజాలు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ముఖ్యంగా 'జైలర్' సినిమాతో బాక్సాఫీస్ దగ్గర తన మార్క్ క్రియేట్ చేసిన దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ ఇప్పుడు మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్‌గా మారిపోయారు. ఆయన తన తర్వాతి ప్రాజెక్టులను ఎవరితో ప్లాన్ చేస్తున్నారనేది ఇప్పుడు ఇండస్ట్రీలో ఒక హాట్ టాపిక్.నెల్సన్ దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఒక సినిమా చేయబోతున్నారనే వార్త గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మాస్ ఎలిమెంట్స్ ను డార్క్ కామెడీతో మిక్స్ చేయడంలో నెల్సన్ స్టైలే వేరు, ఇక తారక్ లాంటి పర్ఫార్మర్ తోడైతే బాక్సాఫీస్ షేక్ అవ్వడం గ్యారెంటీ అని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు. కానీ ఈ క్రేజీ కాంబో సెట్స్ పైకి వెళ్లడానికి మాత్రం ఇప్పట్లో ముహూర్తం కుదిరేలా కనిపించడం లేదు. దీని వెనుక కొన్ని పెద్ద కారణాలే ఉన్నాయని తెలుస్తోంది.అసలు విషయం ఏంటంటే.. నెల్సన్ లైనప్‌లో ఇప్పుడు ఇద్దరు లెజెండరీ హీరోల మల్టీస్టారర్ మూవీ వచ్చి చేరింది. రజనీకాంత్ కమల్ హాసన్ కాంబినేషన్‌లో నెల్సన్ ఒక భారీ ప్రాజెక్టును ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. 'జైలర్ 2' పూర్తి చేసిన వెంటనే ఈ లెజెండరీ మూవీ పట్టాలెక్కనుంది. ఈ భారీ సినిమా షూటింగ్ పూర్తి కావడానికి చాలా సమయం పట్టేలా ఉంది. దీనివల్ల నెల్సన్ ఎన్టీఆర్ సినిమా 2028 నాటికి గానీ మొదలయ్యే ఛాన్స్ లేదని సినీ వర్గాల టాక్.ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మరో ఏడాది పడుతుంది. అలాగే మరో సినిమా కూడా లైన్ లో పెట్టె అవకాశం ఉంది. దేవర 2 రావచ్చని కూడా ఇదివరకే నిర్మాత హింట్ ఇచ్చారు. అటు నెల్సన్ కూడా రజనీ, కమల్ వంటి పెద్ద స్టార్లతో వర్క్ చేయాల్సి ఉండటంతో కాల్షీట్లు సర్దుబాటు చేయడం సవాల్‌గా మారింది. అంటే నెల్సన్ మార్క్ డార్క్ యాక్షన్ డ్రామాలో తారక్ ను చూడాలంటే అభిమానులు మరికొంత కాలం ఓపిక పట్టక తప్పదు. ఈ గ్యాప్‌లో తారక్ మరిన్ని ఇంట్రెస్టింగ్ కథలను ఓకే చేసే అవకాశం కూడా ఉంది.సాధారణంగా పెద్ద ప్రాజెక్టులు అనౌన్స్ అయినప్పుడు అవి పట్టాలెక్కడానికి రకరకాల సమీకరణాలు మారుతుంటాయి. నెల్సన్ ఎన్టీఆర్ సినిమా విషయంలో కూడా ఇదే జరుగుతోంది. రజనీకాంత్, కమల్ హాసన్ ఒకే సినిమాలో కనిపిస్తున్నారంటే అది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక సెన్సేషన్ అవుతుంది. అందుకే నెల్సన్ తన పూర్తి ఫోకస్ ఆ ప్రాజెక్టుపైనే పెట్టబోతున్నారు. ఆ తర్వాతే ఎన్టీఆర్ తో ఉండే సినిమా గురించి పూర్తి స్థాయి పనులు మొదలుపెట్టే ఛాన్స్ ఉంది.2028 అంటే చాలా పెద్ద వెయిటింగ్ లిస్టే అని చెప్పొచ్చు. అప్పటికి ఎన్టీఆర్ మార్కెట్ రేంజ్ ఇంకా పెరిగే అవకాశం ఉంది, అలాగే నెల్సన్ కూడా మరిన్ని హిట్స్ తో దూసుకుపోయే ఛాన్స్ ఉంది. ఈ ఇద్దరి కాంబోలో వచ్చే సినిమా కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నా, ప్రెజెంట్ సిట్యుయేషన్ చూస్తుంటే ఇది కాస్త ఆలస్యమయ్యే ప్రాజెక్టులానే కనిపిస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM